### వరదల్లో చిక్కుకున్న భారత మహిళా క్రికెటర్..

## కాపాడిన ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు!

ఢిల్లీ: భారీ వర్షాల కారణంగా గుజరాత్‌ను వరదలు ముంచెత్తాయి. దీంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. వరద నీరు పోటెత్తడంతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. కనీస అవసరాలకు నోచుకోని దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. ఇక వడోదరలో పరిస్థితులు మరీ దారుణంగా ఉన్నాయి. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు విశ్వమిత్రి నదికి వరద పోటెత్తింది. దీంతో నది కట్టలు తెంచుకుంది. ఈ వరదల్లో భారత మహిళా క్రికెటర్, స్పిన్నర్ రాధా యాదవ్ ఫ్యామిలీ చిక్కుంది. ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ఆమె కుటుంబాన్ని కాపాడాయి. ఈ విషయాన్ని ఆమె స్వయంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నారు. "వడోదరలోని రోడ్లన్నీ జలమయం అయ్యాయి. మేమంతా అందులో చిక్కుకుపోయాం. విపత్కర పరిస్థితుల్లో చిక్కుకున్న మమ్మల్ని రక్షించిన ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలకు ధన్యవాదాలు" అని ఆమె తన పోస్టులో పేర్కొన్నారు.

### నాలుగు రోజులుగా భారీ వర్షాలు.. 28 మంది మృతి

గుజరాత్ రాష్ట్రవ్యాప్తంగా గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో మృతుల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటివరకు 28 మంది మృతిచెందినట్లు అధికారులు వెల్లడించారు. 18వేల మంది నిరాశ్రయులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు. రాష్ట్ర సీఎం భూపేంద్ర పటేల్‌తో ఇప్పటికే ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రం నుంచి అవసరమైన సాయం చేస్తామని ప్రధాని భరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది.

### ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్..

## ముగ్గురు మావోయిస్టులు మృతి

హైదరాబాద్: మావోయిస్టులకు మరోసారి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయారు. జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీప్రాంతంలో మావోయిస్టుల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఎదురుపడిన నక్సల్స్.. భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు. ఈ క్రమంలో పోలీసుల ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఇంకా ఆ ప్రాంతంలో ఇరు పక్షాల మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని చెప్పారు. మృతులను గుర్తించాల్సి ఉన్నదని వెల్లడించారు. 2026 మార్చినాటికి నక్సల్ హింస నుంచి దేశానికి విముక్తి కల్పిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ నెల 25న ప్రకటించిన విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్‌లో యాంటీ నక్సల్ ఆపరేషన్స్‌పై జరిగిన సమావేశం అనంతరం మాట్లాడుతూ.. వామపక్ష తీవ్రవాదంపై అంతిమ దాడికి సమయం వచ్చిందని చెప్పారు. మన దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థకు అతి పెద్ద సవాల్ నక్సలిజమని తెలిపారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఈ సవాల్‌ను స్వీకరించిందని, ఆయుధాలు పట్టినవారిని ప్రధాన జీవన స్రవంతిలోకి తేవడానికి ప్రయత్నించిందని చెప్పారు. నక్సలిజం వల్ల గత నాలుగు దశాబ్దాల్లో 17,000 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. నక్సల్ నేతలను మట్టుబెట్టామని తెలిపారు.

## పత్తి రైతులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్

అమరావతి: రాష్ట్రంలో రైతులు పండించిన పత్తినంతా సీసీఐ కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఏపీ మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత పేర్కొన్నారు. రాష్ట్రంలో పత్తి సాగు, ఉత్పత్తి పెరగడంతో పాటు రైతులకు ఆర్థిక భరోసా కలిగేలా నూతన వంగడాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో రైతుల దగ్గర పత్తి కొనుగోలు చేస్తేనే సెస్ తొలగిస్తామని పత్తి స్పిన్నింగ్, జిన్నింగ్ వ్యాపారులకు మంత్రులు స్పష్టం చేశారు. పత్తి రైతుల దగ్గర మొత్తం పంట కొనుగోలు చేసేలా సీసీఐ కు, కేంద్రానికి లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి పత్తి పరిశ్రమ సమస్యలపై మంత్రులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్రంలో 2017-18లో 20.50 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి జరగ్గా, 2023-24లో 11.58 లక్షల బేళ్ల ఉత్పత్తికి తగ్గిపోయిందన్నారు. ప్లాస్టిక్, గోనె సంచుల్లో పత్తిని ప్యాకింగ్ చేయడం వల్ల జిన్నింగ్ సమయంలో వ్యర్థాలు బయటపడుతున్నాయన్నారు. దీని వల్ల పత్తి నాణ్యత దెబ్బతినడంతో పాటు ధర కూడా తగ్గుతోందని, దీనివల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని మంత్రి అన్నారు.

### వంద శాతం ఈ- క్రాప్‌తో పత్తి రైతులకు మేలు : మంత్రి అచ్చెన్నాయుడు

ఈ- క్రాప్‌లో తప్పనిసరిగా పత్తి రైతులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఈ- క్రాప్‌లో నమోదు చేసిన పంటనంతా సీసీఐ కొనుగోలు చేయాలని ఆ సంస్థ ప్రతినిధికి స్పష్టం చేశారు. అదే సమయంలో ఈ క్రాప్‌లో నమోదు వల్ల ప్రభుత్వం అందించే ఫలాలతో లబ్ధిపొందొచ్చునని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పత్తి దిగుడులు పెంపుదల, వ్యర్థాల నివారణపై మహారాష్ట్ర, తెలంగాణలో పరిస్థితులు అధ్యయనం చేసి తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. పత్తి సేకరణలో ప్లాస్టిక్ వినియోగంపై నివారణకు జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లర్లు ముందుకు రావాలన్నారు. ప్లాస్టిక్ సంచుల్లో వచ్చే పత్తిని కొనుగోలు చేయబోమని రైతులకు తేల్చి చెప్పాలన్నారు. ప్రభుత్వం కూడా ప్లాస్టిక్ వినియోగంపై ఉక్కుపాదం మోపుతుందన్నారు.

## వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి మోపిదేవి, బీద మస్తాన్ రావు రాజీనామా

మొదటి పేజి తరువాయి

ఆయన రిజైన్ చేశారు. ఆయనతో పాటు మరో ఎంపీ బీద మస్తాన్ రావు కూడా రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈమేరకు వీరిద్దరూ ఈ రోజు రాజ్యసభ చైర్మన్ ను కలిసి, రాజీనామా లేఖలను అందజేశారు. అనంతరం వైసీపీకి గుడ్ బై చెబుతున్నట్లు మోపిదేవి వెంకటరమణ ప్రకటించారు. తన రాజీనామాకు చాలా కారణాలు ఉన్నాయన్న మోపిదేవి వెంకటరమణ.. చాలా రోజుల పాటు ఆలోచించాకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. గెలుపైనా ఓటమైనా స్థానిక రాజకీయాల్లో ఉండడమే తనకు ఇష్టమని చెప్పుకొచ్చారు. రాజ్యసభకు రావడం తనకు ఇష్టంలేదన్నారు. త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. టీడీపీలో తనకు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారనేది త్వరలోనే తెలుస్తుందని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని ఈ సందర్భంగా మోపిదేవి స్పష్టం చేశారు.

### వ్యక్తిగత కారణాలే.. బీద మస్తాన్ రావు

మోపిదేవి వెంకటరమణతో కలిసి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన బీద మస్తాన్ రావు స్పందిస్తూ.. వ్యక్తిగత కారణాల వల్ల పార్టీకి, పదవికి రాజీనామా చేసినట్లు చెప్పుకొచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. ఏ పార్టీలో చేరాలనేదానిపై తన అభిమానులు, కార్యకర్తలతో చర్చించి నిర్ణయం తీసుకుంటానని వివరించారు. ఇప్పటి వరకు సహకరించిన వైసీపీ అధినేత జగన్ కు, పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా బీద మస్తాన్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేయాలి ..

మొదటి పేజి తరువాయి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు సూచించారు. తాగునీరు, జల్ జీవన్ మిషన్, పారిశుద్ధ్యం, జాతీయ రహదారులు, గ్యాస్ పైపులైన్ల నిర్మాణం, రైల్వే ప్రాజెక్టులు, అమృత్ -2.0 వంటి ప్రగతి అంశాలపై బుధవారం ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో ప్రధాని నరేంద్ర మోదీ వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. పారిశుద్ధ్య నిర్వహణ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పలు రైల్వే, రోడ్డు ప్రాజెక్టులు, నూతన పైపులైను నిర్మాణ ప్రాజెక్టులను కూడా సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రధాని సిఎస్‌లను ఆదేశించారు. అటల్ మిషన్ ఫర్ రెజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ 2.0 (అమృత్ 2.0)కింద పట్టణాల్లోని ప్రతి ఇంటికి సురక్షిత తాగునీటి సౌకర్యాన్ని కల్పించడం, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్రాజెక్టులు, తాగునీటి వనరుల చుట్టూ పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ప్రధాని ఆదేశించారు.

## 25 కోట్లు ఖర్చు చేసి 8 ఏళ్లపాటు కడితే.. ఏడాదికే కుంగుతున్న బ్రిడ్జి

మొదటి పేజి తరువాయి

మంత్రి చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభం కూడా చేశారు. ఎలాగైతేనేం మన కష్టాలు తీరాయని జనం అనుకునేలోపే సదరు బ్రిడ్జి కుంగిపోవడం మొదలుపెట్టింది. వాహనంతో బ్రిడ్జి ఎక్కితే వైబ్రేషన్స్ ఏర్పడడంతో వాహనదారులు భయాందోళనలకు గురవుతున్నారు. నాసిరకం పనుల కారణంగా ఏడాది కూడా పూర్తికాకముందే బ్రిడ్జి రిపేర్ కు వచ్చిందని మండిపడుతున్నారు. నిజాంసాగర్ మంజీరా నదిపై నిజాంసాగర్ మండల కేంద్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన బ్రిడ్జి పరిస్థితి దారుణంగా మారింది. ఎప్పుడు కూలిపోతుందోనని జనం, వాహనదారులు భయపడుతున్నారు. నిజాంసాగర్ మండల కేంద్రంలో 2016లో నాటి బీఆర్ఎస్ సర్కారు ఓ హైలెవెల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసింది. పనులు కూడా మొదలయ్యాయి. అప్పటి నుంచి సాగి సాగి 2023 నాటికి పూర్తయ్యాయి. దాదాపు రూ.25 కోట్ల ప్రజాధనం ఈ బ్రిడ్జి నిర్మాణంపై ప్రభుత్వం వెచ్చించింది. 2023 మార్చి 15న అప్పటి మంత్రి కేటీఆర్ ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. అయితే, ప్రారంభించి ఏడాది గడిచిందో లేదో బ్రిడ్జి బీటలు వారడం మొదలుపెట్టింది. వంతెనకు ఇరువైపులా రోడ్డు కుంగిపోయింది. దీంతో వంతెనపై ప్రయాణించడానికి వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వంతెనకు పగుళ్లు ఏర్పడడంతో జనం పలుమార్లు ఫిర్యాదు చేయగా.. అధికారులు సదరు కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేశారు. దీంతో కాంట్రాక్టర్ తాత్కాలికంగా మరమ్మతులు చేసి మమ అనిపించాడు. ఈ బ్రిడ్జి పై నుంచి వెళుతుంటే వైబ్రేషన్స్ వస్తున్నాయని, కూలిపోతుందేమోనని భయం కలుగుతోందని వాహనదారులు వాపోతున్నారు.

# వద్దు జగన్... ఉండొద్దు జగన్ !



మొదటి పేజి తరువాయి

పోలవరాన్ని జగన్ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదని, అందుకే 2021 నాటికే పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ కాస్తా ఈ రోజుకీ ఏమీ కాకుండా ఉండిపోయింది అని అన్నారు. కేంద్రం పోలవరానికి ఎనిమిది వేల కోట్లు వైసీపీ హయాంలో ఇస్తే అందులో నాలుగు వేల కోట్లు మాత్రం ఖర్చు పెట్టి నాసి రకం పనులు చేశారని మిగిలిన నాలుగు వేల కోట్లు ఇతర నిధులకు మళ్ళించుకున్నారని చంద్రబాబు విమర్శించారు. అంతే కాదు వైసీపీ ప్రభుత్వం అవగాహన రాహిత్యంతో కాఫర్ డ్యామ్ ని కూడా ఇబ్బంది పెట్టారని దాంతో గ్యాప్ 1 కొట్టుకుపోయేలా చేశారన్నారు. దీంతో చరిత్రలో ఎప్పుడూ రానంత నష్టం జరిగిందన్నారు. దీంతో వైసీపీ సర్కార్ కట్టిన గైడ్ బండ్ కూడా కుంగి పోయిందన్నారు. ఇలా పోలవరానికి దారుణమైన నష్టం వైసీపీ ప్రభుత్వం ఏలుబడిలోనే వచ్చిందని చంద్రబాబు ఆరోపించారు. అంతే కాదు అమరావతి రాజధానిలో ఎంత గబ్బు చేయాలో అంతా చేశారని ఫలితంగా ఆ గబ్బుని తీయడానికి ఏకంగా 35 కోట్ల రూపాయలను ఖర్చు చేయాల్సి వస్తోందని అన్నారు. జగన్ పాలన వల్లనే అధికారులు కూడా ఢిల్లీ వీధులలో తలెత్తుకోలేని పరిస్థితి వచ్చిందని చంద్రబాబు అన్నారు. జగన్ అసలు రాజకీయ పార్టీని నడపడానికి కూడా అర్హుడు కాదని చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. గతంలో బూతులు వినిపించేవని ఇపుడు ఎవరైనా ఎక్కడైనా వింటున్నారా అని ఆయన ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో అందరికీ స్పించేవని ఇపుడు ఎవరైనా ఎక్కడైనా వింటున్నారా అని ఆయన ప్రశ్నించారు. తమ ప్రవేచ్చ ఉందని అందరూ ప్రశాంతంగా ఉన్నారని అన్నారు. ఇక పోలవలో వైఎస్సార్ రం విషయంహయాంలో కేవలం కాలువలే తవ్వాలని రోశయ్య ఏమీ చేయలేదని కిరణ్ కుమార్ రెడ్డి టెండర్లను పిలిచారని తాను వచ్చాకే అసలైన పనులు మొదలయ్యాయని ఏకంగా 72 శాతం పనులు తాను అధికారంలో ఉన్నప్పుడు ఏసి 2019లో దిగిపోయామని చెప్పారు. ఇపుడు మళ్లీ తమ మీదనే పోలవరం బాధ్యత ఉందని అందుకే మూడేళ్ల కాల పరిమితిలో పూర్తి చేసేలా చూస్తామని చంద్రబాబు చెప్పారు.

## 'నా కుటుంబం కబ్జా చేసినట్లు నిరూపిస్తే'...

మొదటి పేజి తరువాయి

బఫర్ జోన్ లలో ఎవరు నిర్మాణాలు చేసినా.. ఏ మాత్రం ఉపేక్షించేది లేదంటూ హైడ్రా విరుచుకుపడుతుంది.. ఉదయాన్నే బుల్డోజర్లతో అక్కడ వాలిపోతుంది.. మధ్యాహ్నానికి పని పూర్తి చేసేస్తున్న పరిస్థితి! ఈ సమయంలో రేవంత్ సర్కార్ పై పలు వర్గాల నుంచి ప్రశంసల జల్లులు కురుస్తుండగా.. ఇంకొంతమంది మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే స్ట్రాంగ్ గా రియాక్ట్ అయిన రేవంత్ రెడ్డి.. అధర్మంపై ధర్మం గెలవాలంటే యుద్ధం అనివార్యం అన్నట్లుగా వ్యాఖ్యానించారు కూడా! ఈ క్రమంలోనే తాజాగా మరోసారి హైడ్రా వ్యవహారంపై సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సచివాలయంలో మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ లో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... ఎఫ్.టీ.ఎల్., బఫర్ జోన్ లలో ఎవరు నిర్మాణాలు చేసినా కూల్చివేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి మరోసారి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా స్పందించిన రేవంత్... హైడ్రా దూకుడు ఆగదన్నట్లుగానే స్పందించారు. ఎఫ్.టీ.ఎల్., బఫర్ జోన్, చెరువులు, నాళాలపై కూల్చివేతలకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు



తెలిపారు. హైడ్రా కూల్చివేతలు మొదలుపెట్టిందే కాంగ్రెస్ నేత పల్లంరాజు నుంచని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ విషయంలో పార్టీలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. కేటీఆర్ తన ఫామ్ హౌస్ కి అనుమతి సర్పంచ్ నుంచి తీసుకున్నట్లు చెబుతున్నారని.. సర్పంచులు ఎలాంటి అధికారిక అనుమతులు ఇవ్వరని రేవంత్ తెలిపారు. అసలు జన్వాడ ఫామ్ హౌస్ లీజుకు తీసుకున్నట్లు ఎన్నికజనాల కోల అఫిడవిట్ లో కేటీఆర్ ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారుకుటుంబం కబ్జా . ప్రజా ప్రయోసమే కూల్చివేతలని పునరుద్ఘాటించారు. ఈ నేపథ్యంలోనే... తన చేసినట్లు కేటీఆర్ చూపిస్తే దగ్గరుండి కూల్చివేయిస్తానని రేవంత్ స్పష్టం చేశారు. 30 ఏళ్ల కిందట కట్టిన అక్రమ నిర్మాణాలైనా సరే హైడ్రా చర్యలు తీసుకుంటుందని.. ఈ విషయంలో హరీష్ రావు సిద్ధమైతే ఆయన నేతృత్వంలోనే చెరువుల ఆక్రమణలపై నిజ నిర్ధారణ కమిటీ వేస్తామని రేవంత్ తెలిపారు.

## జైలుకు వెళ్లిన విషయాన్ని చంద్రబాబు మరిచిపోతారా..

మొదటి పేజి తరువాయి

చంద్రబాబును జైలుకు పంపించిన విషయం తెలిసిందే. చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితంలో జగన్ సీఎంగా ఉన్న సమయంలోనే జైలు ముఖం చూడాల్సి వచ్చింది. తనను జైలుకు పంపించిన వైసీపీ నాయకుల భరతం పట్టాలని ఆరోజే చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లా చిత్తూరులో 700 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సీఎం సొంత జిల్లాలో వైసీపీ కౌన్సిలర్ చేతివాటం, ఉద్యోగాల పేరుతో చీటింగ్, వామ్మో గ్రామ పంచాయతీల్లో నివాసం ఉంటున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సాధారణ సంఘాలు ప్రతి ఏడాది నిధులు విడుదల చేస్తుంటాయి. ఈ నిధులు ఎంత ఖర్చు అయ్యాయి అని ప్రతి సంవత్సరం ఆడిట్ జరుగుతుంది. అయితే గత వైసీపీ సిపి ప్రభుత్వంలో భారీ మొత్తంలో అక్రమాలు జరిగాయని, గ్రామ పంచాయతీలకు కేటాయించిన నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై చిత్తూరు జిల్లాలో ఆడిట్ జరుగుతోంది. చంద్రబాబు నాయుడు సొంత జిల్లా కావడంతో ఆడిట్ పూర్తి స్థాయిలో జరుగుతుంది. అయితే కొందరు. వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు చెప్పినట్లు చేసిన అధికారులు ఇప్పుడు ప్రభుత్వ విచారణ నుండి తప్పించుకోవడానికి ఆడిట్ చేస్తున్న అధికారులకు భారీ మొత్తంలో లంచాలు ఇవ్వడానికి కూడా సిద్ధమయ్యారని ఆరోపణలు వస్తున్నాయి.

### చీప్ లిక్కర్ కు స్పెషల్ బ్యూరో పెట్టిన జగన్, రద్దు చేసిన చంద్రబాబు సర్కార్

మీరు అడిగినంత డబ్బు ఇస్తామని, మా పైన శాఖా పరమైన విచారణ జరగకుండా మమ్మల్ని బయటపడేయాలని కొందరు అధికారులు అడిట్ శాఖ అధికారలతో డీల్ మాట్లాడుతున్నారని వెలుగు చూసింది. జడ్పీ, మండల పరిషత్, నగరపాలక, పురపాలక సంస్థల్లో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు ఆడిట్ చేస్తున్న ఉద్యోగుల మందు ఇలాంటి డిమాండ్లు పెడుతున్నారని తెలిసింది. ఎం బుక్కులు లేకుండానే అనేక పనులు చేశారని, వాటికి ఓచర్లు కూడా లేకుండా డబ్బులు చెల్లించారని ఆడిట్ లో వెలుగు చూసింది. ఇలా భారీ మొత్తంలో నిధులు దుర్వినియోగం చేశారని ఆడిట్ లో ఒక్కసారిగా బయపడుతున్నాయని సమాచారం. ఇలా చిక్కిపోయిన కొందరు ఉద్యోగులు ఇప్పుడు మమ్మల్ని మీరే కాపాడాలని ఆడిట్ శాఖ అధికారులను వేడుకుంటున్నారని తెలిసింది. ఆడిట్ శాఖకు చెందిన అధికారుల ముందు భారీ మొత్తంలో లంచాలు ఇస్తామని ఆ అవినీతి అధికారులు డిమాండ్లు పెట్టారని తెలిసింది. ఇప్పుడు చిత్తూరు జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల్లో ఇదే హాట్ టాపిక్ అయ్యింది. అయితే అవినీతి అధికారులకు ఆడిట్ శాఖ అధికారులు కొమ్ము కాస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆడిట్ శాఖ ఆర్ డిడి గోవిందప్ప అంటున్నారు. ముఖ్యంగా జడ్పీ, మండల పరిషత్, పురపాలక, నగరపాలక శాఖల్లో భారీ మొత్తంలో గోల్ మాల్ జరిగిందని ఆరోపణలు రావడంతో ఆ విషయంలో క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు కూడా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలి తెలిసింది. మొత్తం మీద చిత్తూరు జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతి భాగోతం మరోసారి తెరమీదకు వచ్చింది.

## ఏ పత్రిక చూసినా మళ్లీ ఆ వార్తలే..

మొదటి పేజి తరువాయి



పాలన గాడి తప్పడం, పారిశుద్ధ్యం పడకేయడంతో పల్లె, పట్టణం తేడా లేకుండా ప్రజలు రోగాల బారిన పడుతున్నరని తెలిపారు. ప్రతి రెండు ఇండ్లలో ఒకరు వైరల్ ఫీవర్‌తో వణికిపోతున్నారని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేక, డెంగీ కిట్స్ లేక రోగులు ప్రైవేటుకు వెళ్లి అప్పుల పాలవుతున్నారన్నారు. ఇదంతా చూసీ చూడనట్లు ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ వ్యవహరిస్తుండటం శోచనీయమన్నారు. తప్పుడు లెక్కలు విడుదల చేస్తూ, విష జ్వరాల కేసులను తక్కువ చేసి చూపడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. విషజ్వరాల కారణంగా ఏ ఒక్కరు ప్రాణం కోల్పోకుండా చూడాలని కోరారు. విషజ్వరాలు విజృంభించిన ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. పల్లె, పట్టణాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, డెంగీ కిట్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని గురువారం ఎక్స్ వేదికగా ప్రభుత్వానికి కీలక సూచనలు చేశారు.

## జంపింగుల ఎఫెక్ట్ : జగన్ బ్రిటన్ పర్యటన రద్దు..!

బ్రిటన్ పర్యటన పెట్టుకున్న విషయం తెలిసిందే. అయితే.. తాజాగా ఈ పర్యటనను రద్దు చేసుకునే దిశగా ఆయన ఆలోచన చేస్తున్నారు. అనూహ్యంగా బుధవారం ఒక్కరోజే.. ఉరుములు లేని పిడుగులు పడినట్టుగా పార్టీ పరిస్థితి మారిపోయింది. నిన్న గాక మొన్న తనతో కలిసి నెల్లూరు జైలుకు వచ్చి.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించిన.. పోతుల సునీత వంటి నమ్మకస్తురాలైన నాయకురాలు హ్యాండిచ్చారు. ఇక, ఎంతో నెత్తిన పెట్టుకుని.. అన్ని పదవులకు ఎంపిక చేసిన మోపిదేవి వెంకటరమణ కూడా .. జంప్ అయిపోతున్నారు. ఇక, రేపో మాపో.. మరింత మంది రెడీగా ఉన్నారని సంకేతాలు వస్తున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ఇప్పుడు బ్రిటన్ కు వెళ్తే.. పార్టీపై మరింత ప్రభావం పడే అవకాశం ఉంటుందని జగన్ తలపోస్తున్నారని తెలిసింది. నిజానికి వచ్చే నెలలో 20 రోజుల పాటు ఆయన బ్రిటన్‌లో ఉండేందుకు రెడీ అయ్యారు. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. సిబీఐ కోర్టు నుంచి అనుమతి కూడా తెచ్చుకున్నారు. కుమార్తెలతో కలిసి.. అక్కడ కొన్ని రోజులు ప్రశాంతంగా ఉండాలని నిర్ణయించుకున్న తర్వాత.. అనూహ్యంగా చోటు చేసుకున్న పరిణామాలతో జగన్ ఒక్కసారిగా ఆలోచనలో కూరుకుపోయారు. అయితే.. జగన్‌కు ఇలాంటి పరిస్థితులు కొత్తకావు. గతంలోనూ అనేక మంది నాయకులు వచ్చారు వెళ్లారు. కానీ, అప్పుడు పార్టీ బలంగా ఉంది. కానీ,ఇప్పుడు ప్రజల్లోనే పార్టీ బలంగా లేదు. పైగా.. ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని బలంగా తిప్పికొట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో జగన్ ఇప్పుడు స్థానికంగా ఉండాల్సి ఉంది. అందుకే ఆయన బ్రిటన్ పర్యటనను రద్దు చేసుకునే దిశగా ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. ఏం జరిగినా ఎదిరించాలంటే.. ఆయన ఇక్కడే ఉండడం మంచిదని కొందరు సీనియర్లు కూడా భావిస్తున్నారు. అవసరమైతే.. కొందరిని బుజ్జగించాలని కూడా భావిస్తున్నారు. నిజానికి ఇది జగన్ మనస్తత్వానికి వ్యతిరేకమే అయినా.. ఇప్పుడు తప్పని పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. సో.. మొత్తానికి పార్టీలో ఏర్పడిన కల్లోలం కారణంగా జగన్ విదేశీ పర్యటన రద్దయ్యే అవకాశం మెండుగా కనిపిస్తోంది.

## హైడ్రా ప్రతిపక్షాలపై ప్రతీకారం కోసమా.?హైకోర్ట్ కీలక వ్యాఖ్యలు.!

హైదరాబాద్ : హైడ్రా అనేది ప్రతిపక్ష నాయకుల ఆస్తులను టార్గెట్ చేయడానికే పెట్టినట్లు ఉందని హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన జీహెచ్‌ఎంసీ అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని హైకోర్టు ప్రశ్నించింది. ముందుగా తప్పుచేసిన ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. 10-20 ఏళ్ల క్రితం నిర్మాణాలను ఇప్పుడు ఎందుకు ముట్టుకుంటున్నారని హైడ్రా తరుపున హాజరైన ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిని కూడా హైకోర్టు ప్రశ్నించింది.

కూల్చివేతలపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు..

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన హైడ్రా చేపడుతున్న కూల్చివేతలపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. దుర్గంచెరువు ఎఫ్‌టీఎల్‌లో పరిధిలో ఉన్న కావూరి హిల్స్ కాలనీలో ఉన్న కొన్ని నిర్మాణాలకు హైడ్రా ఇచ్చిన నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ విజయసేన్ రెడ్డి.. కేవలం కొన్ని నిర్మాణాలకు మాత్రమే నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. అదే ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న ఇనార్బిట్ మాల్, రహేజా టవర్స్‌కి నోటీసులు ఎందుకు ఇవ్వలేదు అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

లక్ష అనధికార నిర్మాణాలు :- హైదరాబాద్ మహా నగరంలో లక్ష అనధికార నిర్మాణాలు ఉన్నాయని, వారందరికి నోటీసులు ఎందుకు జారీ చేయలేదని కోర్ట్ సూటిగా ప్రశ్నించింది. అసలు ఏ ప్రాతిపదికన నోటీసులు ఇస్తున్నారని హైకోర్టు అడిగింది. కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన నిర్మాణాలను మాత్రమే ఎందుకు లక్ష్యంగా చేసుకున్నారు అని హైడ్రా అధి కారులను న్యాయమూర్తి ప్రశ్నించారు. ఇక గురువారం ఉదయం దుర్గం చెరువు ప్రాంతంలోని సుమారు 104అక్రమ నిర్మాణాలకు హైడ్రా నోటీసులు జారీ చేసింది.

జీహెచ్‌ఎంసీ అధికారులపై ఎందుకు చర్యలు లేవు..

దుర్గంచెరువు ఆక్రమణలపై రెవెన్యూ అధికారుల ఫోకస్ పెట్టారు. చెరువు చుట్టూ పలువురు ప్రముఖుల నివాసాల గుర్తింపు. ఎఫ్‌టీఎల్ జోన్‌దుర్గంచెరువును ఆనుకుని ఖరీదైన భవనాల నిర్మాణించారని గుర్తించారు. లో నిర్మాణాలు ఉన్నట్టు గుర్తించిన రెవెన్యూ అధికారులు. 204మందికి నోటీసులు పంపిన శేరిలింగంపల్లి తహశీల్దార్. 30 రోజుల్లోగా స్వచ్ఛందంగా కూల్చివేయాలని నోటీసులలో పేర్కొన్న అధికారులు. ఎఫ్‌టీఎల్ జోన్‌లోనే అద్దెకు ఉంటున్న సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి. ఆయన ఉంటున్న అద్దె ఇంటికి కూడా నోటీసులు జారీ చేసిన అధికారులు. అంతే కాకుండా నెక్లార్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, కావూరి హిల్స్, అమర్ కోఆపరేటివ్ సొసైటీలోని నివాసాలకు కూడా శేరిలింగంపల్లి తహశీల్దార్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.!

# భూదాన భూములను రక్షించాలి



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో భూదాన భూములను రక్షించాలని రాష్ట్ర సర్వోదయ మండలి మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ గిరిప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. వనపర్తి జిల్లా భూదాన భూములు కన్యాక్రాంతం కాకుండా రక్షించాలని గురువారం సర్వోదయమండలి వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) భాను ప్రకాష్ కు వినతి పత్రం సమర్పించారు. జిల్లా కలెక్టర్ కు ఈ వినతిపత్రం పంపుతామని భాను ప్రకాష్ చెప్పారు. అనంతరం గిరి ప్రసాద్ మాట్లాడారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 41 వేల ఎకరాల భూదాన భూములు ఉండగా, అందులో 10,000 ఎకరాలను పంపిణీ చేశారన్నారు. తక్కిన 31 వేల ఎకరాల్లో పలుచోట్ల భూములు ఆక్రమణలకు గురయ్యాయన్నారు. వాటిని రక్షించేందుకు పలు చర్యలు చేపట్టాలని కోరారు. ధరణి వెబ్సైట్లో 'భూదాన భూముల' సర్వే నెంబర్లకు ఎదురుగా 'భూదాన భూములు'అని నమోదు చేయాలన్నారు. దీనివల్ల ఆ భూములు కొనకుండా అమ్మకుండా అడ్డుకట్ట వేయాలన్నారు. పేదలు దున్నుకుంటున్న భూదాన భూములు మినహా భూస్వాములు ఆక్రమించుకున్న భూములను కలెక్టర్లు స్వాధీనం చేసుకోవాలని కోరారు. గ్రామాల్లో భూదాన భూముల వద్ద 'భూదాన భూముల'ని ఎమ్మార్వోలు బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. 'రాష్ట్రభూదాన యజ్ఞం బోర్డు' ఏర్పాటుకు ప్రతి జిల్లా కలెక్టర్ ప్రతిపాదన పంపాలని రాష్ట్ర సర్వోదయమండలి నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా ఉమ్మడి జిల్లా లోని కలెక్టర్లకు వినతి పత్రాలు ఇస్తున్నామన్నారు, కలెక్టర్లు ప్రతిపాదనలు పంపితే 'రాష్ట్ర భూదాన యజ్ఞం బోర్డు' ఏర్పాటు కు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందన్నారు. సర్వోదయమండలి జిల్లా అధ్యక్షుడు జే రమేష్, కమిటీ సభ్యుడు కే శ్రీరామ్, గోపాల్, నాయకులు గోపాలకృష్ణ, కాకం బాలస్వామి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాలలో వైద్య శిబిరాలు!!

## ఐశ్వర్యమే ఆరోగ్యం - ఆరోగ్యమే ఐశ్వర్యం





టేకులపల్లి (గౌతమ్ న్యూస్): సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ గారి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది బద్దు తండా రామచంద్రుని పేట, జి కొత్త తండా, కోయగూడెం, చింతోని చలక తండా, బేతంపూడి, రాజారాం తండా, వజ్జోని గూడెం గ్రామాలలో ఈరోజు వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది ఈ శిబిరాలలో అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి తగు చికిత్సను అందించటం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ దినేష్ గారు మాట్లాడుతూ వ్యాధులు వచ్చిన తర్వాత బాధపడే కంటే వ్యాధుల బారిన పడకుండా వ్యాధులపై అవగాహన పెంచుకొని సాధ్యమైనంతవరకు ఆసుపత్రి మెట్లు ఎక్కకుండా ఆరోగ్యకరంగా జీవించడంపై ప్రధానంగా ప్రజలు దృష్టి పెట్టాలని ఐశ్వర్యమే ఆరోగ్యం - ఆరోగ్యమే ఐశ్వర్యం అని





దీని కొరకు వైద్య ఆరోగ్యశాఖ వారిచ్చే సూచనలు సలహాలను పాటించాలని ప్రజలను ఈ సందర్భంగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి ఆరోగ్య విస్తరణ అధికారి దేవా సూపర్వైజర్లు గుజ్జ విజయ నాగు బండి వెంకటేశ్వర్లు ఇల్లందు డివిజన్ క్షయ వ్యాధి పర్యవేక్షణ అధికారి శంకర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి హారిక, రుక్సానా, చందన, శైలజ, ఏఎన్ఎంలు కమల నాగలక్ష్మి ఎల్లమ్మ రమా కుమారి సుజాత వెంకటరమణ స్రవంతి స్వప్న సుజాత అరుణాదేవి లక్ష్మి అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

# ఘనంగా స్పోర్ట్స్ డే



ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా హాకి లెజేంట్ మేజర్ ధ్యాన్ చాంద్ జయంతి పురస్కరించు కొని ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. పాల్గొని హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చందు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో క్రీడల శాఖ అధికారి తుల రవి, కలెక్టరేట్ ఏ ఓ రాజ్ కుమార్, డి పి ఆర్ ఓ రఫిక్, కలెక్టరేట్, క్రీడల శాఖ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసమే కవితక్క పై కేసులు..

## బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న .




ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: తెలంగాణ జాగృతి అధినేత కల్వకుంట్ల కవిత పై రాజకీయ దురుద్దేశంతో తప్పుడు కేసులు నమోదు చేశారని బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న అన్నారు. ఈ మేరకు గురువారం ఆయనమీడియాతో మాట్లాడారు. విపక్షాలు కేవలం వాళ్ళ రాజకీయ లబ్ధి కోసమే, తప్పుడు ఆరోపణలు చేసి, లేని లిక్కర్ స్కాంమ్ జరిగిందని సృష్టించి, ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ పై బురద చల్లి పబ్బం కడుపుకున్నాయని అన్నారు. తప్పుడు ఆరోపణలు, అభియోగాలు సుప్రీంకోర్టు సాక్షిగా, తొలగిపోయి కవితక్క కడిగిన ముత్యాల బయటికి వచ్చిందనీ అన్నారు. ఉద్యమ నాయకుడి వారసురాలైన కవితక్కను వేధించి అవమానించి, తప్పుడు ఆరోపణలు చేసిన వాళ్ల రాజకీయాలు భూస్థాపితం కావడానికి సమయం దగ్గరలోనే ఉన్నదని అన్నారు. కవితక్క పై విమర్శలు చేసే ముందు తమ చరిత్ర ఏంటో తెలుసుకొని మాట్లాడాలని సూచించారు. రానున్న రోజులలో కెసిఆర్ నేతృత్వంలో టిఆర్ఎస్ పార్టీ పూర్వ వైభవం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కనుమరుగైన క్రీడలు!!

## కొరవడిన క్రీడా స్ఫూర్తి!! మొక్కుబడిగా అంతర్జాతీయ క్రీడా దినోత్సవం!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): అంతర్జాతీయ క్రీడా దినోత్సవం ఈనెల ఆగస్ట్ 29న తెలంగాణ రాష్ట్రంలో మొక్కుబడిగా జరుపుకున్నారు, రాష్ట్రంలో క్రీడల పట్ల 1980 సంవత్సరం నుంచి 2008 వరకు క్రీడల పట్ల గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు క్రీడల పట్ల అప్పట్లో చూపిన శ్రద్ధ అప్పట్లో ఉన్న పట్టుదల అమోఘ్యం ఆనాడు ప్రభుత్వ



పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం వల్ల విద్యార్థులు పాఠశాలల్లో వాలీబాల్, ఫుట్బాల్, ఖోఖో, క్రికెట్, తదితర క్రీడలను ఆడుతూ క్రీడా రంగానికి పూర్వవైభవం తీసుకువచ్చారు, కానీ రాను రాను ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టకపోవడం తో క్రీడారంగం కుదేలైంది, కేవలం ప్రతి సంవత్సరం మొక్కుబడిగా అంతర్జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకొని చేతులు దులుపుకోవడం తప్ప ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకపోవడం విచారకరం దీని వల్ల విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రీడలకు దూరమైపోతున్నారు, అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ ఆగస్టు 29 ఆయన జయంతి సందర్భంగా



జాతీయ క్రీడా దినోత్సవం ప్రకటించి జరుపుకుంటున్నారు, క్రీడలు శారీరక దారుఢ్య నీకే కాకుండా మానసిక ఉల్లాసానికి ఆటలు ఎంత దోహదపడతాయి కేవలం పథకాలకి పరమావధికాకుండా క్రీడల పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది ఇప్పటికీ దేశంలో 57 శాతం మంది క్రీడలకు దూరంగా ఉన్నట్లు వివిధ సర్వేలో వెల్లడైంది, పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలలో క్రీడారంగం అంతరించిపోతుంది ప్రతి ఒక్కరు సామాజిక మాధ్యమాలపై టీవీలు, సెల్ ఫోన్లు,ఇంటర్నెట్, లాప్టాప్ లో వంటి వాటికి బానిసలై క్రీడలను విస్మరిస్తున్నారు, 1840 సంవత్సరంలో ప్రారంభమైన క్రీడారంగం నేటికి ఆశించిన లక్ష్యాలను సాధించలేకపోతుంది, క్రీడారంగం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊక దుంపుడు ఉపన్యాసాలతో కాలం వెళ్లదిస్తూ క్రీడా రంగాన్ని ప్రోత్సహించకుండా నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి, కథ టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 10 సంవత్సరాల కాలం పాటు ఈ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసినప్పటికీ అందులో అవసరమయ్యే క్రీడ సామాగ్రిని సమకూర్చలేదని విమర్శలు వస్తున్నాయి, ఎంతో లక్ష్యంతో గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి చేతులు దులుపుతున్నది, ప్రతి మనిషికి క్రీడలు జీవితంలో గెలుపు



ఓటములను నేర్పిస్తాయని వాటిని తట్టుకొని విజయం వైపు పరుగులు తీయడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయి అంతేకాక ఓర్పు సహనం ఏకాగ్రత ఏదైనా సాధించాలని తపన మానసికస్థైర్యం ఆటల వల్లే వస్తాయి, ఆటలు ఆడపిల్లలు చదువులోనే కాక జీవితంలో వచ్చే అన్ని సమస్యలను చాకచక్యంగా ఎదుర్కోగలరని అధ్యయనాలు తెలుపుతున్నాయి, జాతీయ క్రీడా అనగానే గుర్తుకొచ్చే హాకీ ఈ ఆటతో ప్రపంచ చిత్రపటంలో మారుమోగిన ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా గురువారం ఆగస్టు 29న దేశవ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నారు, తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల



కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా రంగాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ పోస్ట్ కూడా భర్తీ చేసింది కూడా నియమించింది, తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నప్పటికీ ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడం మూలంగా క్రీడలో రాణించలేకపోతున్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం క్రీడారంగానే తెలంగాణ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో బలోపేతం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను క్రీడలకు సంబంధించిన అన్ని ఆట వస్తువులను అందుబాటులో ఉంచాలని విద్యార్థులు క్రీడాకారులు కోరుతున్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా రంగాన్ని ఈ రాష్ట్రంలో బలోపేతం చేసే దిశగా అడుగులు ముందుకు వేస్తున్నారు, లక్ష సాధన తో క్రీడారంగానే బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఫుట్ బాల్ క్రీడాకారుడుగా పేరుపొందిన ముఖ్యమంత్రి క్రీడలను అభివృద్ధి పరచాలని రాష్ట్రంలోని క్రీడాకారులు కోరుతున్నారు,

# సింగరేణి విద్యా వ్యవస్థను అభివృద్ధి పరచాలని చైర్మన్ అండ్ ఎండి బలరాం కు వినతిపత్రం అందజేసిన

## తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కోట శివశంకర్.



భద్రాద్రి కొత్తగూడెం అర్ సి(గౌతమ్ న్యూస్): సింగరేణి భవన్ : సింగరేణి విద్యాసంస్థల్లో విద్యార్థులను కాపాడండి. సింగరేణి విద్యా వ్యవస్థను అభివృద్ధి పరచండి.సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీ లో ఎయిడెడ్ గ్రూపులను కాపాడండి ,ఎయిడెడ్ లెక్చరలను కాపాడాలని హైదరాబాదులో సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ని కలిసి వినతి పత్రం అందించిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్న కొత్తగూడెం సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో ఎయిడెడ్ గ్రూపులు కాలక్రమైన ఎత్తివేయడం వలన కాలక్రమైన సీనియర్ లెక్చరర్లు వేరే కాలేజీకి వెళ్లిపోవడం వలన చాలామంది విద్యార్థులు కాలేజీలో చేరకుండా ఎంతో అనుభవం కలిగిన సరియైన లెక్చరర్లు లేక విద్యార్థులు ఎవరు సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో చేరడం లేదని దయచేసి సీనియర్ లెక్చరులను కచ్చితంగా కంటిన్యూ చేస్తూ సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ లాభాపేక్ష లేకుండా ఎన్నో కోట్ల రూపాయలను సింగరేణి ద్వారా విద్యార్థులకు ఖర్చు పెడుతుందని దానికి తగ్గట్టు సీనియర్ లెక్చరులను ఎయిడెడ్ గ్రూపులో విద్యార్థులను సెక్షన్లను కచ్చితంగా ప్రతి సంవత్సరం అందులో ఎయిడెడ్ సెక్షన్లలో విద్యార్థులు చేరేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని లేకపోతే ప్రతి సంవత్సరం ఎయిడెడ్ గ్రూపులు విద్యార్థులు లేక ప్రతి సంవత్సరం ఒక్కొక్క సెక్షన్ ఎత్తివేయడం వలన చాలా అన్యాయం జరుగుతుందని దీని వల్ల సీనియర్ లెక్చరర్లు వేరే కాలేజీలలోకి వెళ్లిపోవడం వలన అనేకమంది విద్యార్థులు మన కాలేజీ వైపు రాక సరైన లెక్చరర్లు లేరని విద్యార్థులు మన కళాశాలలో చేరకుండా ప్రవేట్ కాలేజీల వైపు మొగ్గు చూపుతున్నారని వెంటనే చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ప్రత్యేక దృష్టి వహించి ఎయిడెడ్ గ్రూపులను ఎయిడెడ్ సెక్షన్లను ప్రతి సంవత్సరం రెన్యువల్ చేయాలని ఎట్టి పరిస్థితుల్లో ఎయిడెడ్ లెక్చరర్ లను వర్క్ లోడ్ లేదని సీనియర్ లెక్చరర్ లను ప్రభుత్వానికి సరెండర్ చేయొద్దని విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం కాలేజీ అటాచ్డ్ హాస్టల్ అనుమతులు వెంటనే తీసుకురావాలని 15 సంవత్సరాల నుంచి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం పేద ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థుల కోసం కాలేజీ అటాచ్డ్ హాస్టల్ పర్మిషన్ తీసుకురావాలని ప్రయత్నాలు చేస్తుంటే కొంతమంది జిఎంలు కావాలని పేద వర్గాలకు విద్య అందకుండా విద్యార్థులు మెస్ చార్జీలను చేతి నుంచి డబ్బులు ఖర్చు పెట్టుకునే విధంగా బలహీన వర్గాలకు విద్యను అందకుండా చాలా ఖర్చుతో కూడుకున్నట్టు సింగరేణి విద్యాసంస్థల లో సింగరేణి ఎడ్యుకేషన్ జిఎం విద్య అధికారులు కుళ్లు కుతంత్రాలు చేస్తున్నారని వెంటనే చైర్మన్ ప్రత్యేక దృష్టి వహించి సింగరేణి విద్యాసంస్థల్లో క్రమశిక్షణ పర్యవేక్షణ మహిళల పట్ల పరిరక్షణ విద్యార్థినిల పట్ల అసభ్య ప్రవర్తన వీటన్నిటి పైన సమగ్రమైన విచారణ నిర్వహించి పేద నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉచిత విద్య అందేలాగా కళాశాలన్నిటిని విద్యాసంస్థలన్నిటిని అభివృద్ధి చేయాలని తద్వారా మంచి మంచి సీనియర్ లెక్చరులను రిక్రూట్మెంట్ చేసుకోవాలని ఎంతో హై ఎడ్యుకేషన్ క్వాలిఫికేషన్ ఉన్న లెక్చరర్లను రిక్రూట్మెంట్ చేసుకోవాలని రికమండేషన్లకు పైరవీలకు తావు లేకుండా బోధన బోధన ఇతర సిబ్బంది ఉద్యోగాలని భర్తీ చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ ప్రత్యేకంగా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది.

# రుణమాఫీలో రైతుల సమస్యలు పరిష్కరిస్తాం!!

## రైతులకు చేదోడు గా వ్యవసాయ శాఖ!! పెద్దకొత్తపల్లి మండలం వ్యవసాయ శాఖ అధికారి వెల్లడి!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో రైతాంగం ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా నిరంతరం వ్యవసాయ శాఖ రైతుల కు అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను పరిష్కరించుతుందని పెద్దకొత్తపల్లి మండల వ్యవసాయ అధికారి శిరీష అన్నారు, ఈ మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ పథకం తో రైతులు పడుతున్న కొన్ని ఇబ్బందులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ వ్యవసాయ శాఖ పరిష్కరిస్తుందని చెప్పారు, చిన్న చిన్న పొరపాట్లు సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ కాకపోయినప్పటికీ అట్టి రైతులను గుర్తించి బ్యాంకులలో స్వయంగా వ్యవసాయ శాఖ అధికారులు వెళ్లి రైతుల వివిధ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆమె అన్నారు, పెద్దకొత్తపల్లి మండలంలోని మొత్తం తొమ్మిది క్లస్టర్ గ్రామాలు ఉండగా అందులో 5000 మంది రైతులకు ఒక విస్తరణ అధికారి (ఏ ఈ ఓ) లు పని చేస్తున్నారని మండల ఏవో శిరీష తెలిపారు, క్లస్టర్ గ్రామాల పరిధిలోని ఇతర గ్రామాలతో పాటు ఏఈవోలు ప్రతి



గ్రామంలో రైతులకు అందుబాటులో ఉంటున్నారని 2 లక్షల రుణమాఫీ తో పాటు వాన కాలం వ్యవసాయ సీజన్ కు సంబంధించి రైతులకు వ్యవసాయంలోని మెలకువలు పెట్టుబడులు సూచనలు సలహాలు పురుగుమందులు క్రిమిసంహారక మందులు వంటి అనేక అంశాలను రైతులకు వివరిస్తున్నామని అవగాహన కల్పిస్తున్నామని ఏవో శిరీష తెలిపారు, రుణమాఫీలో మాఫీ కానీ రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేసే దిశగా పనిచేస్తుందని ఇందుకోసం రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు, పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని కల్వకోల్ చెన్నప్పరావుపల్లి, నారాయణ పల్లి గంట్రాయ్ పల్లి, కొత్తపేట, సాతాపూర్, మారేడు మాన్ దీన్నే, యాపట్ల, చిన్న కొత్తపల్లి, చిన్న కార్వాముల, పెద్ద కార్వాముల, పెద్దకొత్తపల్లి, దేవుని తిరుమలాపూర్, వెన్న చర్ల, ముష్టిపల్లి, నక్కలపల్లి, మరికల్, జగనాథపురం, తదితర గ్రామాలలోని ఏఈఓ లు బాలస్వామి, ముజీబ్, వినోద్, సుధారాణి, రవి, అనిల్, మల్లేష్, రవి, జానకిరామ్ రైతులతో ప్రతిరోజు ఆయా క్లస్టర్ గ్రామాలలోని రైతు వేదికల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రతి విషయంలో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేస్తున్నామని ఆమె తెలిపారు, కావున ప్రతి ఒక్కరు వ్యవసాయ శాఖ ఏఈఓ లకు సహకరించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శిరీష కోరారు,

## నేతకానీల సమస్యలపై కలెక్టర్ కి వినతి పత్రం అందించిన నేతకానికులసంఘం



ఏటూరునాగారం(కన్నాయిగూడెం)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: నేతకాని కుల హక్కుల పరిరక్షణ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు ఆధ్వర్యంలో నేతకాని సమస్యలు నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో ఎస్సీ కార్పొరేషన్ నిధులలో తగిన ప్రాధాన్యత కల్పించాలి,హైదరాబాద్ వేదికగా నేతకాని కులస్తులకు నేతకాని భవన్ ఏర్పాటు చేయాలని, నేతకానీలకు విద్య ,ఉద్యోగ అవకాశాలలో తగిన ప్రాధాన్యత కల్పించాలి, నేతకానిలకు సివిల్స్, గ్రూప్స్ లో ఫ్రీ కోచింగ్ ఇచ్చే విధంగా ప్రభుత్వందృష్టికితీసుకువెళ్లాలని, మొదలగు నేతకాని సమస్యలపై ములుగు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, అలాగే కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు జాడి రాంబాబు రాష్ట్ర ఉపాధ్యక్షులు దికొండ కాంతారావు, మంగపేట మండల అధ్యక్షులు జాడి సాంబశివరావు ,కన్నాయిగూడెం మండల అధ్యక్షులు సునారికాని రాంబాబు, మరియు జనగం సంతోష్ పాల్గొనడం జరిగింది.

## సింగరేణి లో జీ.ఓ. 22 వెంటనే అమలు చేయండి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): హైదరాబాద్ : సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,జీ.వో 22 ప్రకారం వేతనాలు పెంచాలని, లాభాల్లో వాటా ఇతర సమస్యలు పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గురువారం ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా చాలిచాలని వేతనాలతో సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులు విధులు నిర్వహిస్తూ, సింగరేణి కి లాభాలు తీసుకువస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ ,ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు ,సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బుర్ర తిరుపతి, ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన

### ప్రకృతి హరిత దీక్ష అధ్యక్షుడు మొక్కల రాజశేఖర్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ప్రకృతి హరిత దీక్షలో భాగంగా కొట్టూరు నుర్వి రాజశేఖర్ అలియాస్ మొక్కల రాజశేఖర్, ప్రతిరోజు క్రమం తప్పకుండా గత ఐదు సంవత్సరముల నుండి నాన్ స్టాప్ గా ఏదైనా ఒక మొక్కని నాటు తున్నారు, నాటుతూ ఫోటో వీడియో తీస్తున్నారు, ఈరోజు "జాతీయ క్రీడ దినోత్సవం", మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా 140 అల్లనేరేడు,10 కానుగ,5 నెమలి నార మొక్కలు ఇల్లందు క్రాస్ రోడ్ నుంచి పాల్వంచ వెళ్లే పెట్రోల్ బంక్ వరకు రోడ్డు వెంబడి ఫారెస్ట్ గోడ పక్కన నాటడం జరిగినది, వాహనాల నుంచి వచ్చే వేడి కాలుష్యాన్ని తగ్గించడానికి మరియు వాహన దారుల కి ఆహ్లాదకర వాతావరణ కల్పించడానికి, పక్కనే ఉన్నటువంటి అడవి లోని వన్య ప్రాణులు కోతుల కి %ఁ% పక్షులకు ఆహారము, నివాసం మరియు రక్షణ కల్పించడానికి, గత ఐదు సంవత్సరముల నుండి ఈ ప్రాంతంలో మొక్కలు తాటి గింజలు నాటడం చేస్తున్నారని వారు తెలియ జేసి నారు,నాటిన తాటి పండ్లు ఇప్పుడు మొలకలు వచ్చినందుకు సంతోషి స్తున్నాని,మరియు వాహనదారులు మొక్కల రాజశేఖర్ చేసే ప్రకృతి సేవలకు అభినందనలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల భూపేష్ , రాష్ట్ర కార్యదర్శి ముత్యాల క్రాంతి నాయుడు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు పి. శ్యామ్, సామర్ల సమ్మయ్య, రాజు, బాబూలాల్, రమేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర నేత కాసాని ఐలయ్యను పరామర్శించిన

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): ఖమ్మం : అనారోగ్యంతో ఖమ్మం ఆరోగ్య హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కొత్తగూడెం కు చెందిన సిపిఎం సీనియర్ నాయకులు కాసాని ఐలయ్యను పరామర్శించిన కొత్తగూడెం శాసన సభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కూనంనేని సాంబశివరావు. కాసాని ఐలయ్య త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య సిపిఎం ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు కే నర్సయ్య సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ వీర్ల రమేష్ నాయకులు వంశి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శివంపేటలో బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు



నర్సాపూర్(గౌతమ్ న్యూస్): మండల కేంద్రమైన శివంపేట కు చెందిన మత్స్య కార్మిక సంఘం సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సాపూర్ లోని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి నవీన్ గుప్తా గార్ల పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని పార్టీకి ఎప్పుడు అండగా ఉండాలని అన్నారు. మత్స్య కార్మిక సంఘం బి ఆర్ఎస్ నాయకులు కోడలి నాగేష్ ,కాముని కిషన్ , గంగారం , జీడిపల్లి రాజు ,ఎంపటి కృష్ణ , పూస నాగరాజు , కరెబాల్ సత్తయ్య, కిషన్ , నరసింగరావు , ముద్దగాళ్ల సంజీవ్ , తదితరులు చేరినారు . ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి , లక్ష్మీ రవీందర్ రెడ్డి , వారాల గణేష్ , ప్రభు లింగం గౌడ్ , అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ ఓటర్ జాబితా రూపకల్పన పటిష్ట చర్యలు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి.

### పంచాయతీ ఎన్నికల సన్నద్ధత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించిన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అదికారి.



ఏటూరునాగారం (ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: పంచాయతీ ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి. పార్థసారథి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి హైదరాబాద్ నుంచి పంచాయతీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తాడ్వాయి తహసిల్దార్ కార్యాలయం




నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ఫోటో తో కూడిన ఓటర్ జాబితా రూపకల్పన చేయాలని అన్నారు. ఓటరు జాబితా నుంచి గ్రామ పంచాయతీ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వార్డుల వారీగా కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆయన సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు గ్రామంలోని వార్డుల వారీగా అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని అన్నారు. బ్యాలెట్ బాక్స్ లను తనిఖీ చేసి అవసరమైన మరమ్మత్తులు నిర్వహించాలని, మొదటి దశ బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని గుర్తించి వారి వివరాలు అందజేయాలని, రిటర్నింగ్ అధికారులు, ప్రిసీడింగ్ అధికారులుగా విధులు నిర్వహించే వారికి అవసరమైన శిక్షణ అందించేందుకు వీలుగా ప్రతి జిల్లా నుంచి 10 మంది రిసోర్స్ పర్సన్ ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి శిక్షణకు పంపాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు వివిధ దశలలోజరుగుతాయని, దానికి సంబంధించి ముద్రించాల్సిన బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రేస్ మొదలగు అంశాలను ముందుగానే ప్రణాళికరూపొందించుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## భయం ఎరగని వడ్డెర ఓబన్న

### వడ్డె రాజుల దుస్థితి !!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): భారత స్వాతంత్ర పోరాట సమరవీరుడు వడ్డే ఓబన్న సంచార జాతికి చెందిన ఓబన్న సాయుధ పోరు, భీకర పోరు లో సైన్యంతో వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత పాత్ర చరిత్రలో తక్కువ చేయడం అత్యంత దురదృష్టకరం, వడ్డెర కులంలో జన్మించిన వడ్డే ఓబన్న భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు చెంచులతో, కూడిన సంచార తెగల సైన్యాన్ని సమర్థంగా నడిపించి దట్టమైన నల్లమల అడవుల్లో సైతం తనకంటూ కంపెనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పరుగులు





పెట్టించడంలో ఆయన కీలక పాత్ర పోషించిన వీరుడు ఒడ్డే ఓబన్న ఈ ముఖ్య పాత్ర పోషించిన ఓబన్న వీరత్వాన్ని తక్కువ చేయడానికి ఈరోజు వడ్డెర జాతి మాత్రమే కాకుండా సభ్య సమాజంలో చాలా సీరియస్ గా తీసుకుంటున్నారు, కనీసం ఇప్పటికైనా స్వతంత్ర వీరుడు వడ్డెర ఓబన్నకు తగిన గుర్తింపు లభిస్తే సంచార జాతి వడ్డెర కులానికి మాత్రమే కాకుండా బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంఘంలో గుర్తింపు గౌరవం లభిస్తుందని పలువురు అంటున్నారు, ప్రతి సంవత్సరం జనవరి 11న వడ్డే ఓబన్న జయంతి వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా ప్రతి ఒక్క బహుజనులు వడ్డే ఓబన్న ఆశయ సాధన కోసం ఆయన లక్ష్యాలను కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది, దేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాల కాలం గడిచిన సంచారజాతులైన వడ్డెర కులస్తులు ఇప్పటికి తమ వృత్తిని నమ్ముకొని రెక్కలు ముక్కలు చేసుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నారు, చేతులు గన్ను రెక్కలు ముక్కలైన వడ్డెర జాతి తమ కుల వృత్తిని నమ్ముకుని గుట్టలు రాలు బలమైన బండలు బద్దలు కొట్టే జీవనాన్ని కొనసాగిస్తున్నారు, శ్రమజీవులుగా శ్రామికులుగా కష్టజీవులుగా ఈ రాష్ట్రంలో వడ్డెర్ల జీవన విధానం లో నేటికీ మార్పు రాలేదు, అన్ని రంగాల్లో వెనుకబడిపోతున్న వడ్డెర కులస్తులు ఉద్యోగ పరంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను రూపొందించి రిజర్వేషన్ ప్రాతిపదికన అన్ని రంగాల్లో సమ న్యాయం చేయాలని పలువురు వడ్డెర సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు, తెలంగాణ రాష్ట్రంలో వడ్డెరల జాతి జనాభాలో 1:5 భాగం ఉందని అయినప్పటికీ వెనకబడి పోతున్నామని పలువురు వాపోతున్నారు, బీసీ బలహీన వర్గాల జాతిలో కొనసాగుతున్న వడ్డెరలను ఎస్సీ జాబితాలో చేర్చాలని గత కొన్ని సంవత్సరాల నుంచి అనేక డిమాండ్లు ఉద్యమాలు కొనసాగినప్పటికీ పాలక ప్రభుత్వాలు అగ్రవర్ణాలు అణచివేత ధోరణితో వడ్డెరలను ఎరుగకుండా అణచివేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి, ఇప్పటికైనా వడ్డెర కులస్తుల సమస్యలను ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని నిత్యం ఎండకు వానకు అడవులలో రాళ్లు కొట్టి జీవిస్తున్న వడ్డెరల బతుకులలో మార్పు తీసుకురావాలని పలువురు కోరుతున్నారు,

## ఐటిడిఏ అన్ని శాఖల అధికారులతో సమీక్షించిన పీవో

ఏటూరునాగారం(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఏ ఏటూరునాగారం మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఐటిడిఏ డిప్యూటీ డైరెక్టర్లు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ట్రైబల్ వెల్ఫేర్, డివిజనల్ మేనేజర్ జీసిసి, గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ మరియు అన్ని జిల్లాల అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్మెంట్ ఆఫీసర్లతో గిరిజన సంక్షేమ సంస్థల్లో ఆరోగ్యం, విద్య, పారిశుద్ధ్యం మరియు మౌలికసదుపాయాల పై సమావేశం నిర్వహించ ఈ కింది అదేశాలు జారి చేసారు. టీడబ్లు విద్యా సంస్థలలోని కంటింజెంట్ ఉద్యోగులు జీతాలు మరియు సీజనల్ వ్యాధులు, పారిశుధ్యం మరియు హాజరు సమస్యలను పర్యవేక్షించండి. ఇప్పటికే ఉన్న మరమ్మత్తు సమస్యలతో పాటు సంస్థల యొక్క పాత్రలు మరియు స్టవ్‌ల అవసరాలపై





సమీక్షించబడింది. అదనంగా, మరమ్మత్తులో ఉన్న ఆర్వో వాటర్ ప్లాంట్ల పనితీరు మరియు సంస్థ యొక్క విద్యార్థుల హాజరు ఆధారంగా సంబంధిత హెచ్ ఎమ్ లేఖతో ఆర్వో ప్లాంట్ల యొక్క కొత్త అవసరాలుసమర్పించండి.విద్యార్థులకు యూనిఫాం కుట్టడం యొక్క స్థితి మరియు పురోగతిపై సమీక్షించారు బదిలీలు మరియు పదోన్నతులపై సమీక్షించబడింది మరియు కమిషనర్ గిరిజన సంక్షేమ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని నిర్దేశించబడింది, స్వీకరించబడిన ప్రత్యేక కేసులపై ప్రాతినిధ్యాలు, ధృవీకరించబడ్డాయి మరియు తదుపరి చర్య కోసం ప్రధాన కార్యాలయానికి పంపడం మరియు సమ్మతిని నివేదించడం జరగాలడిగ్రీ కళాశాల, ఏటూరునాగారం, ఈ ఎం ఆర్ యెస్ బయ్యారం, ఎమ్ యెస్ యెస్ కొత్తగూడ, డార్మిటరీ బ్లాక్ దామరవంచ, ఏ హెచ్ యెస్ పర్వతగిరి మరియు ఇతర మరమ్మతు పనుల స్థితిగతులపై జిల్లాల వారీగా సమన్వయ సమీక్ష నిర్వ హించారు.అదనంగా సాదిరెడ్డిపల్లి, సీతానగర్, చిన్నబోయినపల్లి, కాటారం తదితర ప్రాంతాల్లో మరమ్మతు పనులు చేపట్టి వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలి. భవనాలు పూర్తిగా పనిచేసేలా చేయడానికి ఏవైనా అదనపు అవసరాలను సమర్పించడానికి మధ్యలో నిలిచిపోయిన సంస్థలలోని భవనాలపై సమీక్షించబడింది . అన్ని బాలికల సంస్థలో కాంపౌండ్ వాల్‌ను పెంచడం మరియు భద్రతా కారణాలు మరియు పాఠశాల కాంప్లెక్స్‌లో లైట్ల ఏర్పాటు కోసం ఎటువంటి ఉల్లంఘన సమస్య లేకుండా చూసుకోవడం. జిల్లాల్లోని గిరిజన భవన్‌తో సహా సంస్థల్లో గిరిజన మూలాంశం మరియు సంస్కృతికి సంబంధించిన గోడ పెయింటింగ్‌ను చేపట్టేందుకు డిడి మరియు డిటిడివో 3 సంస్థలను పైలట్‌గా సమర్పించాలి. జిసిసి ద్వారా ఆహారం మరియు సౌందర్య సాధనాల సేకరణలు మరియు అన్ని టీడబ్లు సంస్థల కోసం బ్లీచింగ్ పౌడర్‌లను కొనుగోలు చేయడానికి ఇండెంట్ సమర్పించండి.చివరగా అన్ని డిప్యూటీ డైరెక్టర్లు మరియు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారులు మరియు అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ అధికారులు సంస్థలను క్రమం తప్పకుండా సందర్శించి ఆరోగ్యం, పారిశుద్ధ్యం మరియు మౌలిక సదుపాయాలను పర్యవేక్షించి పరిష్కరించాలని అభ్యర్థించారు ములుగు మరియు భూపాలపల్లి డిప్యూటీ డైరెక్టర్లు వై. పోచం, మహబూబాబాద్ సైదా మాలోత్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి వరంగల్. సౌజన్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.వీరభద్రం, జిసిసి డివిజనల్ మేనేజర్ జి. ప్రతాప్ రెడ్డి, గురుకులం వరంగల్ రీజనల్ కోఆర్డినేటర్ జాను నాయక్, ములుగు, భూపాలపల్లి అసిస్టెంట్ ట్రైబల్ డెవలప్‌మెంట్ అధికారులు జి. దేశిరామ్, కొత్తగూడ శ్రీ ఆర్. భాస్కర్, ప్రిన్సిపల్ గురుకులం ఏటూరునాగారం శ్రీనివాస్, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఘనంగా తాండూర్ మాజీ ఎమ్మెల్యే గృహప్రవేశం



తాండూర్(గౌతమ్ న్యూస్): నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నూతనంగా నిర్మించిన ఆఫీస్ గృహప్రవేశం గురువారం ఘనంగా జరిగింది. పార్టీ కార్యకర్తల కోసం భారీ వ్యయంతో నిర్మించిన ఆఫీస్ బిల్డింగ్ ప్రజలకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ 5 న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రథం చేయండి


**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య.**




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : వచ్చే నెల సెప్టెంబర్ 5 వ తేదిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయ ప్రథం చేయాలని బికేఎంయు అనుబంధ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు ఎల్లయ్య అన్నారు. గురువారం కొత్తగూడెంలోని శేషగిరి భవన్లో వీశంశెట్టి పూర్ణ చంద్రరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదలు అనేక సమస్యలు ఎదుర్కుంటున్నారని, ఆ సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమిండ్దామన్నారు. 200రోజుల పనిదినాలు కల్పించాలని, రోజుకు వేతనం రూ.700 చెల్లించాలని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని, ఇంటి స్థలాలు లేని వ్యవసాయ కార్మికులు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరీ చేయాలని, పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరీ చేయాలని, 50 సం. దాటిన వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.6 వేల పింఛన్ ఇవ్వాలని, పేదలందరికీ కూలీబందు ప్రవేశపెట్టి రూ.10 వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బికేఎంయు జిల్లా నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు,నునావత్ గోవింద్, బొర్ర కేశవరావు, సుంకిపాక ధర్మ, సడియం నాగరాజు, బిక్కులాల్ తదితరులు పాల్గొన్నారు.

## బోడు గ్రామంలో సన్మాన కార్యక్రమం

**ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,HMపి.యస్.బోడు గారిని ఘనంగా సన్మానించిన బోడు గ్రామస్థులు,గ్రామ పెద్దలు,మహిళలు యూత్**





టేకులపల్లి **(గౌతమ్ న్యూస్):** ఈ రోజు ది.29.08.2024 టేకులపల్లి మండలం,బోడు గ్రామపంచాయితి పరిధిలోని బోడు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 11 సంవత్సరాలు పని చేసి బదిలీపై వెల్లిన ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,HM గారిని గ్రామస్థులు,గ్రామ పెద్దలు, యూత్, మహిళల సమక్షంలో లక్ష్మణ్ నాయక్ సార్ సేవలను కొనియాడుతూ ఘనంగా సన్మానించారు. వీరితో పాటు బదిలీ పై వెళ్లిన పంచాయతీ సెక్రటరీ బాలకృష్ణ ను, వెటర్నరీ అధికారి ప్రవీన్ & PG HM గా పదోన్నతి పొందిన జోగా రవి గారిని ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాధా,సర్పంచ్ ఈర్ప లక్ష్మీనారాయణ, భూక్యా సైదులు, తేరాల రాజేశ్వరరావు, తేరాల రమేష్,క్యాగర్ల శ్రీనివాస్,పోతుగంటి వీరభద్రం,శేఖర్,సాంబయ్య,బాలాజీ టీచర్,బానోత్ బాలాజీ,కొండా రెడ్డి, సుజాత,ఈశ్వరి,రాజేశ్వరి,బొడ్డుపల్లి నరసింహారావు,శ్రీను,లక్ష్మణ్ ప్రస్తుత సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## 547మంది ఎస్సై అభ్యర్థుల శిక్షణ పూర్తి

**బీఆర్ఎస్ హయాంలోనే నియామకాలు**

**సెప్టెంబర్‌లో పాసింగ్ అవుట్ పరేడ్**




హైదరాబాద్,: బీఆర్ఎస్ హయాంలో నియామకమైన 547మంది ఎస్సై శిక్షణార్థులు మరో పది రోజుల్లో తమ పాసింగ్ అవుట్ పరేడ్‌ను నిర్వహించనున్నారు. 2022 ఏప్రిల్‌లో 17,516 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేసేందుకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పలు నోటిఫికేషన్లు విడుదల చేసింది. వాటిల్లో 16,929 కానిస్టేబుల్, 587 ఎస్సై పోస్టులు ఉన్నాయి. ఎస్సై పోస్టులకు విజయవంతంగా పలు దశల్లో ప్రిలిమినరీ టెస్టు, ఫిజికల్ ఈవెంట్స్, మెయిన్స్ పరీక్షలు నిర్వహించి గతేడాది ఆగస్టులోనే తుది ఫలితాలు వెల్లడించి వెంటనే సెప్టెంబర్‌లో శిక్షణకు ఆహ్వానించారు. వీరికి రాష్ట్ర పోలీసు అకాడమీలో ఇండోర్, అవుట్‌డోర్ విభాగాల్లో శిక్షణ ఇచ్చారు. సివిల్ అభ్యర్థులకు 12నెలలు, ఏఆర్ అభ్యర్థులకు 10నెలలు, టీఎస్ఎస్పీ అభ్యర్థులకు 9నెలలు శిక్షణ ఇవ్వగా.. షెడ్యూల్ ప్రకారం అన్నీ ఈ సెప్టెంబర్‌లోనే ముగిసేలా పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్త్ చర్యలు తీసుకున్నారు. మహిళా అభ్యర్థులకు సైతం ఇక్కడే శిక్షణ ఇచ్చారు. వారికి ప్రత్యేకంగా హాస్టళ్లు, మెస్ వసతి కల్పించారు. మొత్తం 587 మందిని ఎంపిక చేయగా.. శిక్షణకు ముందే కొందరు అన్‌విల్లింగ్ అని వివిధ ఉద్యోగాలకు వెళ్లిపోగా, ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాలతో మరి కొందరు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఇంకొందరు శిక్షణను వదిలి వెళ్లగా.. ప్రస్తుతం 547 మంది శిక్షణ పూర్తిచేసుకున్నారు. వీరిలో సివిల్ 401, ఏఆర్ 83, టీజీఎస్పీ 29, ఫింగర్ ప్రింట్ 9, ఐటీ అండ్ కమ్యూనికేషన్ 22, పీటీఓ 3 ఉన్నారు. పోలీసు అకాడమీలో నిర్వహించే పాసింగ్ అవుట్ పరేడ్‌కు సీఎం, మంత్రులు రానుండడంతో పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు డీజీ అభిలాష బిష్త్ తెలిపారు. రెండ్రోజుల క్రితం పోలీసు అకాడమీ అధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

## కాంగ్రెస్ పాలనకు గురుకులాలే నిదర్శనం

**సొంత శాఖపై సీఎం ఏంచేస్తున్నట్టు?**

**విద్యార్థులను ఎలుకలు కరిచిన ఘటనపై హరీశ్ ఆగ్రహం**



హైదరాబాద్,: గురుకుల విద్యార్థులు ఎలుకలు కరిచి దవాఖానల పాలవుతుంటే సీఎం ఏం చేస్తున్నారంటూ మాజీమంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన ఎట్లుందో చెప్పడానికి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న గురుకులాలే నిదర్శనమన్నా రు. మొన్న రామాయంపేట గురుకుల పాఠశాలలో 12మంది విద్యార్థుల మీద, నిన్న నల్లగొండ జిల్లాలోని కొండభీమనపల్లి గురుకుల పాఠశాలలో 13 మంది విద్యార్థుల మీద ఎలుకల దాడి చేశాయని గురువారం ఎక్స్ వేదికగా హరీశ్ తెలిపారు. పాముకాటుకు గురై విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారని, కలుషిత ఆహారం తిని, ఎలుకల కాటుకు గురై దవాఖానల పాలవుతున్నారని పేర్కొన్నారు. 8 నెలల కాలంలో 500 మం ది పైగా గురుకుల విద్యార్థులు దవాఖానల పాలయ్యారని, 36 మంది విద్యార్థులు ప్రా ణాలు కోల్పోయారని ఆందోళన వ్యక్తంచేశారు. విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న రేవంత్‌రెడ్డే బాధ్యుడని స్పష్టం చేశారు.

## మహిళల భద్రత,సైబర్ క్రైమ్,ట్రాఫికింగ్,మత్తు పదార్దాలపై అవగాహన సదస్సు




బయ్యారం **(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ఆదేశానూసరంగా అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో గురువారం మండలంలోని నామాలపడు ఏకలవ్య మోడల్ స్కూల్ లో షీ టీమ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గార్ల, బయ్యరం పరిధి సీఐ రవి కుమార్, బయ్యారం ఎస్సై తిరుపతి, షీ టీమ్ ఎ ఎస్సై ఆనందం పాల్గొని షీ టీం గురించి వివరిస్తూ విద్యార్థులందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని, వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని అపరిచిత వ్యక్తులు కానీ,అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి అన్నోన్ లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100,షీ టీమ్ నెంబర్లలో సంప్రదించాలని,ఆడవారు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టి సేఫ్ ఆప్ ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించకుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి ,వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది. ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను



నేర్చుకోవాలి అని సోషల్ మీడియా ను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని, ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ ను గానీ,పోలీసులకు గానీ సంప్రదించాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు.షీ టీం ను సంప్రదించడానికి క్యు ఆర్ కోడ్ విధానాన్ని ఫేస్ బుక్,ట్విట్టర్, ఇన్స్టగ్రాం ఉపయోగించుకోవాలని, అలాగే సోషల్ మీడియా లో కూడా షీ టీం ను సంప్రదించవచ్చనని తెలిపారు. ఇంకా మానవ అక్రమ వివాహ రవాణా, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ క్యూఆర్ కోడ్ పిటిషన్ మరియు సైబర్ నేరాలు మరియు సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, డయల్ 100 మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్య వివాహాల గురించి 100 మంది విద్యార్థినీలకు అవగాహన కల్పించడం ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని,అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని,షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గోప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935, 7901142009 కి తెలియపరిచినచో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాజాగృతి బృందంబీ సతిష్, తిరుపతి, జపిహెచ్ఎస్ హెడ్మాస్టర్ అశోక్ కుమార్ , వైఎస్ ప్రిన్సిపాల్ ధనరాజ్ షీ టీం సిబ్బంది డబ్ల్యుపిసి అరుణ,పార్వతి, బరోసాస్తాఫ్ సాహితీ, ఏ హెచ్ టి యు సుప్రజ,తదితరులు పాల్గొనడం జరిగింది.

## పంచాయతీ ఓటర్ జాబితా రూపకల్పనకు పటిష్ఠ చర్యలు

**రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.పార్థసారధి.**

**పంచాయతీ ఎన్నికల సన్నద్ధత పై జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తో వీడియో కాన్ఫరెన్స్.**

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం కలెక్టరేట్ : పంచాయతీ ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.పార్థసారథి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.పార్థసారథి హైదరాబాద్ నుండి పంచాయతీ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్లు డి %శ్రీ%.వేణు గోపాల్, విద్య చందన లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాష్ట్ర ఎన్నికల కమీషనర్ సి.పార్థసారథి మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పిస్తూ ఫోటోతో కూడిన ఓటర్ జాబితా రూపకల్పన చేయాలని అన్నారు. ఓటరు జాబితా నుంచి గ్రామ పంచాయతీ ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వార్డుల వారీగా కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆయన సూచించారు .ఎన్నికల నిర్వహణకు గ్రామంలోని వార్డుల వారీగా అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలనిర్వహణకు అవసరమైన మేర సిబ్బందిని గుర్తించి వారి వివరాలను అందజేయాలని, రిటర్నింగ్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులుగా విధులు నిర్వహించే వారికి అవసరమైన శిక్షణ




అందించేందుకు వీలుగా ప్రతి జిల్లా నుంచి 10 మంది రీసోర్స్ పర్సన్ ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి శిక్షణకు పంపాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య , జడ్పీ సీఈవో చంద్రశేఖర రావు, డిపిఓ చంద్రమౌళి, ఎలక్షన్ సెల్ సూపర్డెంట్ ధారా ప్రసాద్, డి.ఎల్.పి సుధీర్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## 79.40 లక్షలతో ఆసుపత్రి ఆధునీకరణ పనులు త్వరలో ప్రారంభిస్తాం

**పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేస్తున్నాను.**

**కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.**


భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** పాల్వంచ: 79.40 లక్షల డీఎంఎఫ్ట్ నిధులతో పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధునీకరణ పనులుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు, అతి త్వరలో పనులు ప్రారంభిస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం సుమారు రెండు గంటల పాటు ఇన్ పేషెంట్లుగా ఉన్న రోగుల వద్దకు వెళ్లి అన్ని వార్డులు కలయ తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఎంఎల్ఏ కూనంనేని మాట్లాడుతూ త్వరలో డయాలసిస్ యూనిట్లను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించబోనని తెలిపారు. ఆసుపత్రిలో మరింత సేవలందించేందుకు నూతన బిల్డింగులు ఇతర సేవల కోసం 10 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా అన్ని సౌకర్యాలు కల్పించడానికి తాను కృషి చేస్తున్నట్లు అదే విధంగా



వైద్యులు కూడా ప్రజలకు వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్ ఎం ఓ సోమరాజు దొర, సీపీఐ జిల్లా కార్యదర్శి SK సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, దుగిరాల సుధాకర్, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, మన్యం వెంకన్న, శనగారాపు శ్రీనివాస్, జకరయ్య, వైఎస్ గిరి, వలపు యాకయ్య, కొంగర అప్పారావు, సత్యనారయణ, ఆదినారాయణ, వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో దేశాల మధ్య సంఘీభావం, సమన్వయం అవశ్యం

చైనా నేత జిన్పింగ్ స్పష్టీకరణ అమెరికా జాతీయ భద్రతా సలహాదారుతో భేటీబీజింగ్ : అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సులివాన్తో చైనా అధ్యక్షుడు జీ జిన్పింగ్ గురువారం ఇక్కడి గ్రేట్హాల్ ఆఫ్ ది పీపుల్ భవనంలో సమావేశమయ్యారు. ప్రస్తుతం వేగంగా మారుతున్న పరిణామాలు, అల్లకల్లోలంగా వున్న ఈనాటి ప్రపంచంలో దేశాల మధ్య సంఘీభావం, సమన్వయం వుండాల్సిన అవసరం వుందని, కానీ విభజన లేదా సంఘర్షణలు కాదని జిన్పింగ్ పేర్కొన్నారు. పారదర్శకత, పురోగతిని ప్రజలు కోరుకుంటారని, అంతేకానీ బహిష్కరణలు లేదా తిరోగమనాలు కోరుకోరని ఆయన వ్యాఖ్యానించారు. రెండు ప్రధాన దేశాలుగా చైనా, అమెరికాలు చరిత్రకు, ప్రజలకు, యావత్ ప్రపంచానికి బాధ్యత వహించాల్సి వుందన్నారు. ప్రపంచ శాంతి, ఉమ్మడి అభివృద్ధి ప్రయోజనాలకు ఒక స్థిరమైన వనరుగా వుండాలని జిన్పింగ్ అభిప్రాయపడ్డారు. రెండు దేశాల్లోనూ అలాగే చైనా-అమెరికా సంబంధాల్లోనూ గొప్ప మార్పులు చోటు చేసుకున్నాయని అన్నారు. సుస్థిరమైన, ఆరోగ్యకరమైన, నిలకడతో కూడిన చైనా-అమెరికా సంబంధాల పట్ల చైనా నిబద్ధత విషయంలో ఎలాంటి మార్పు లేదని ఆయన స్పష్టం చేశారు. పరస్పర గౌరవం, శాంతియుత సహజీవనం, సమాన అవకాశాలు, సహకారం ప్రాతిపదికన సంబంధాలు కొనసాగాలన్న మౌలిక సూత్రంలో మార్పు లేదన్నారు. దేశ సార్వభౌమాధికారం, భద్రత, అభివృద్ధి ప్రయోజనాల



విషయంలో చైనా వైఖరి దృఢంగా వుందన్నారు. చైనా, అమెరికా ప్రజల మధ్య నెలకొన్న సాంప్రదాయ స్నేహ బంధాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాల్లో కూడా ఎలాంటి మార్పు లేదని జిన్పింగ్ స్పష్టం చేశారు. అమెరికా కూడా ఇదే దిశా నిర్దేశంతో చైనాతో కలిసి పనిచేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. చైనాను, చైనా అభివృద్ధిని సానుకూల, సహేతుకమైన కోణంలో చూడగలదని ఆశిస్తున్నట్లు తెలిపారు. పరస్పర అభివృద్ధిని సవాలుగా తీసుకోవడం కన్నా ఒక అవకాశంగా చూడాల్సి వుందన్నారు. రెండు దేశాలు కలిసి ముందుకు సాగేందుకు సరైన మార్గాన్ని కనుగొనడంలో చైనాతో కలిసి పనిచేయగలదని ఆశిస్తున్నట్లు చెప్పారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన!



**అమరావతి,:** రాష్ట్రంలో జరిగిన భూ కుంభకోణాలపై సిసోడియా నివేదికపై వచ్చే కేబినెట్‌లో చర్చించి లెక్కలన్నీ బయటపెడతామని, అక్రమాలకు బాధ్యులైన అందరి పైనా చర్యలు ఉంటాయని మంత్రి నారా లోకేష్ తెలిపారు. వైసీపీ పాలనలో విశాఖలో రాజారెడ్డి రాజ్యంగా అమలైందని ఆయన ఆరోపించారు. బెదిరించి భూముల దోపిడీ చేశారని.. ఆ క్రమంలో నేరాలు జరిగాయన్నారు.విశాఖ పట్టణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు కేంద్రంగా మారుస్తామని మంత్రి పేర్కొన్నారు. ఆ దిశగా పెట్టుబడిదారులతో చర్చిస్తున్నామన్నారు. ఎన్డీఏకు ప్రజాక్షేత్రంలో మంచి తీర్పు వచ్చింది ఇక కోర్టులో తీర్పు పెండింగ్‌లో ఉందన్నారు. ఓ పత్రిక తనపై తప్పుడు కథనాలు ప్రచురించిందని.. తప్పు చేసినట్టు ఆ పత్రిక ఒప్పుకోలేదని.. అందుకే 75కోట్లకు పరువు నష్టం దావా వేశానన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో పాత విధానం అమలు చేస్తామని.. సెప్టెంబర్ 11న ముఖ్యమంత్రి సమక్షంలో ఫేజ్ రీయింబర్స్‌మెంట్ అమలు మీద నిర్ణయం తీసుకుంటామన్నారు. అధికారం టీడీపీకి కొత్త కాదని.. తాను ఎప్పుడూ మంత్రిగా ఉన్నా ఖర్చులు అన్నీ తన సొంత డబ్బుతోనే పెడతానన్నారు. ప్రభుత్వం ఖర్చుతో కప్పు కాఫీ కూడా తాను తాగలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి లాగా తనకు ప్రజాధనం లూటీ చేయడం రాదని మంత్రి ఆరోపించారు. రుషికొండ, సర్వేరాళ్ల కోసం వందల కోట్లు దుర్వినియోగం చేశారని విమర్శించారు. రెడ్ బుక్‌ను ఖచ్చితంగా ఫాలో అవుతానని ముందే చెప్పానన్నారు. ఏ అధికారులు చట్టాన్ని ఉల్లంఘించారో వాళ్ళను వదిలిపెట్టనని చెప్పానని.. తప్పు చేయని వాళ్ళు ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. సినీనటికి వేధింపులు వ్యవహారం బయటకు వచ్చిందని.. ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో ఆ నటి వేదన చూస్తే అర్థం అవుతోందన్నారు. వాటిలో అధికారుల ప్రమేయం బయటకు వస్తుంది.. వాటి అన్నింటి మీద విచారణ జరగాలన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల స్కూలుకు వెళ్లే విద్యార్థుల సంఖ్య 35 లక్షలకు పడిపోయిందని ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వం విద్యావ్యవస్థలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షిస్తున్నామన్నారు.నాడు నేడు స్కీం.. మనబడి %-% మన భవిష్యత్ పేరుతో కొనసాగుతుందన్నారు. సీబీఎస్ఈ కోర్సు పరీక్ష టఫ్‌గా ఉంటుందని.. వాళ్లకు సరైన ప్రిపరేషన్ కూడా పరీక్షలకు వెళ్లారని, అందుకే నెగటివ్ ఫలితాలు వస్తున్నాయన్నారు. విద్యావ్యవస్థలో సంస్కరణలు అవసరమని, వాటిని అమలు చేయడం కోసం ఉపాధ్యాయ సంఘాలు, మేధావుల అభిప్రాయాలను తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న పరిశ్రమల విస్తరణ, కొత్త పెట్టుబడుల కోసం పారిశ్రామిక వేత్తలతో మాట్లాడుతున్నామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

## త్వరలో 'భారత్ డోజో యాత్ర '



న్యూఢిల్లీ : త్వరలో 'భారత్ డోజో యాత్ర' చేపట్టనున్నట్లు కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం ప్రకటించారు. మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణనిచ్చే పాఠశాల లేదా ప్రాంతాలను డోజోగా వ్యవహరిస్తారు. భారత్ జోడోయాత్రలో భాగంగా వేలాది కిలోమీటర్లు ప్రయాణించామని, తాము బస చేసిన ప్రాంతాల్లో ప్రతి రోజూ జివు-జిత్సు (జపనీస్ మార్షల్ ఆర్ట్) ప్రాక్టీస్ చేసేవారమని అన్నారు. ఫిట్‌గా ఉండటానికి సులభమైన మార్గంగా ప్రారంభించిన ఈ మార్షల్ ఆర్ట్ త్వరలో కమ్యూనిటీకి చేరువైందని, తాము బస చేసిన ప్రాంతాల్లోని తోటి యాత్రికులు, యువతను, విద్యార్థులను మార్షల్ ఆర్ట్స్ ఒకచోటకు చేర్చిందని ఎక్స్‌లో పేర్కొన్నారు. శిక్షణనిస్తున్న వీడియోలను కూడా పోస్ట్ చేశారు. ఆ వీడియోలో విద్యార్థులకు రాహుల్ మార్షల్ ఆర్ట్స్ సెషన్లు నిర్వహించారు. మెడిటేషన్, జివు-జిత్సు, అకిడో (జపాన్ మార్షల్ ఆర్ట్స్), అహింసావిధానంతో ఘర్షణను పరిష్కరించే పద్ధతుల సామరస్య సమ్మేళనమైన ఈ జెంటిల్ ఆర్ట్స్‌ను యువతకు పరిచయం చేయాలనే లక్ష్యంతోనే నిర్వహించామని అన్నారు. ఘర్షణ వాతావరణాన్ని సౌమ్యంగా మార్చే విలువల్ని వారిలో పెంపొందించాలని, దయ, సురక్షితమైన సమాజాన్ని నిర్మించేందుకు అవసరమైన సాధనాలను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని రాహుల్ పేర్కొన్నారు. తాను అకిడోలో బ్లాక్ బెల్ట్, జివు-జిత్సులో బ్లూ బెల్ట్ సాధించానని తెలిపారు. ఈ రోజు నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా తన అనుభవాలను ప్రజలతో పంచుకోవాలనుకున్నానని, దీనిద్వారా కొందరిలోనైనా ఈ మార్షల్ ఆర్ట్స్‌ను నేర్చుకోవాలనే స్ఫూర్తి కలగాలని ఆశిస్తున్నానని రాహుల్ పేర్కొన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు సాగిన భారత్ జోడో యాత్ర 2022 సెప్టెంబర్‌లో ప్రారంభమై.. 2023 జనవరిలో ముగిసింది. అనంతరం ఈ ఏడాది జనవరి 14న మణిపూర్‌లో ప్రారంభమైన భారత్ జోడో న్యాయ్ యాత్ర మార్చి 16న ముంబయిలో ముగిసిన సంగతి తెలిసిందే.

## హుస్నాబాద్ గర్వపడేలా నైపుణ్యం సాధించాలి



హుస్నాబాద్ రూరల్: హుస్నాబాద్ ప్రాంతం గర్వపడేలా ఏదో ఒక రంగంలో నైపుణ్యం సాధించాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా క్రీడా దినోత్సవం కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన కబడ్డీ, వాలీబాల్ క్రీడలను విద్యార్థులతో కలిసి ఆటలు ఆడారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు విద్యార్థులు వచ్చే సంవత్సరం కల్లా స్పోర్ట్స్ స్కూల్ లో అడ్మిషన్లు తీసుకోవాలన్నారు. నియోజకవర్గం నుండి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఆటల్లో సెలెక్ట్ అయి ఆటలాడితే ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు ఇస్తానన్నారు. అలాగే జాతీయ స్థాయిలో ఆటలు ఆడితే ఒక్కొక్కరికి లక్ష రూపాయలు నజరానా ఇస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ రుణాన్ని తీర్చుకోవాలంటే రాష్ట్రస్థాయి దేశస్థాయిలో క్రీడల్లో రాణించాలన్నారు. నియోజకవర్గంలో వ్యాయామ ఉపాధ్యాయుల ఖాళీలు ఎక్కడ ఉన్నా వాటిని పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వం సివిల్స్ ప్రిలిమ్స్ పాస్ అయి మెయిన్స్ పాస్ అయిన వారికి రాజీవ్ గాంధీ స్కీమ్ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందుతుందన్నారు. మినీ స్టేడియంలో మద్యం తాగితే వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జాతీయస్థాయిలో రాణించిన క్రీడా విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, పిసిసి సభ్యులు కేడం లింగమూర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ అనిత రెడ్డి, కౌన్సిలర్ చిత్తారి పద్మ రవీందర్, పేరుక భాగ్యరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు తదితరులు పాల్గొన్నారు.

## మంకీపాక్స్ ఆర్టిపిసిఆర్ కిట్ ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

గురువారం సచివాలయంలో మొట్టమొదటి ఆర్టీసీఆర్ కిట్ ని ఆవిష్కరించారు సీఎం చంద్రబాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంకీపాక్స్ వ్యాధి నిర్ధారణ కోసం పూర్తి స్వదేశీయంగా విశాఖ మెడిటెక్ జోన్ లో ఆర్టిపిసిఆర్ కిట్ ని అభివృద్ధి చేయడం అభినందనీయమని అన్నారు. మంకీపాక్స్ ఆర్టిపిసిఎల్ కిట్.. ప్రపంచ వేదికపై మేక్ ఇన్ ఏపీ ఖ్యాతిని ఘనంగా చాటుతుందన్నారు. ఈ కిట్ తయారీ బృందాన్ని సీఎం అభినందించారు. ఈ సందర్భంగా ఆర్టీపిసిఆర్ కిట్ ను సీఎం చంద్రబాబు తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కిట్ ని తక్కువ ధరతో త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మెడిటేక్ ప్రతినిధులు సీఎం చంద్రబాబుకి తెలిపారు. ఇక కార్మికులకు త్వరలోనే పది లక్షల బీమా పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు సీఎం చంద్రబాబు. చంద్రన్న బీమాను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని.. భీమా పరిహారాన్ని కుదించి ఆంక్షలతో లబ్ధిదారులను తగ్గించిందని అన్నారు. పరిశ్రమల భద్రత అంశంలో రాజీ పడవద్దు అన్నారు చంద్రబాబు. భద్రతా ప్రమాణాలపై థర్డ్ పార్టీతో ఆడిట్ చేయించాలని అధికారులను ఆదేశించారు.



# యూపీఎస్, కొత్త సీసాలో పాత సారా...

దాదాపు 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సామాజిక, ఆర్థిక భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ కొత్త సీసాలో పాత సారాలా ఉంది. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌కు రూపాంతరమే ఈ యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యూపీఎస్). 2004కు పూర్వం నియమితులైన ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ స్కీం(ఓపీఎస్) ఉండేది. పాలకులు ఉద్యోగుల సంక్షేమాన్ని పక్కనబెట్టి అమలులో ఉన్న పాత పెన్షన్ స్కీంకు బదులు కొత్త పెన్షన్ స్కీమ్ తీసుకువచ్చారు. ఈ ఓపీఎస్, సీపీఎస్, యూపీఎస్ వల్ల ఉద్యోగులకు ఎంత మేరకు మేలు జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ఓల్డ్ పెన్షన్ పథకం కింద ఉద్యోగులకి సామాజిక ఆర్థిక భద్రత లభించేది. పాత పెన్షన్ పరిధిలోని ఉద్యోగికి రిటైర్మెంట్ సమయంలో 50% పెన్షన్, ఒకవేళ ఉద్యోగి మరణిస్తే కుటుంబసభ్యులకి 30% ఫ్యామిలీ పెన్షన్, నిర్ణీత గ్రాట్యుటీ, కమ్యూటేషన్ వంటి అదనపు సౌకర్యాలు ఉండేవి. 2004లో ఎన్డీయే ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ స్కీమ్ ప్రవేశ పెట్టింది. 2004 జనవరి 1 తర్వాత నియమితులైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్‌ను వర్తింపజేస్తూ అప్పటి భారత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కొత్త పింఛన్ పథకాన్ని దేశంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అన్వయించుకొని వారి ఉద్యోగులకు అమలు చేయడం ప్రారంభించాయి.

### సీపీఎస్ పెన్షన్ విధానం..

సీపీఎస్ ఉద్యోగి తన బేసిక్ పే (మూలవేతనం) డీఏ (కరువు భత్యం)లో కలిపి 10% మ్యాచింగ్ గ్రాంట్‌గా, ప్రభుత్వం నుంచి మరో 10,% సొమ్మును నేషనల్ పెన్షన్స్ స్కీం ట్రస్ట్‌లో జమ చేస్తారు. ఉద్యోగికి కేటాయించిన పర్మనెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నెంబర్లో (ప్రాన్) ఈ మొత్తం సొమ్ము జమ అవుతుంది. ఉద్యోగి పదవీ విరమణ పొందే వరకు జమైన మొత్తం సొమ్ము నుండి 60% డబ్బును మాత్రమే ఉద్యోగికి నగదుగా చెల్లిస్తారు. మిగతా 40% డబ్బును భారతీయ స్టాక్ మార్కెట్లో పెట్టుబడిగా పెడతారు. దానిపై వచ్చే లాభాన్ని నెలవారి పెన్షన్ కింద రిటైర్డ్ ఉద్యోగికి చెల్లిస్తారు. సీపీఎస్ ఉద్యోగి సొమ్మును తీవ్ర ఒడిదుడుకులతో కూడిన స్టాక్ మార్కెట్లో పెట్టుబడిగా పెట్టడం వల్ల ఉద్యోగి సొమ్ముకి ఆర్థిక భద్రత లోపిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులుగా వారి జీవితాంతం ప్రజలకు సేవ చేసి పదవీ విరమణ పొందిన అనంతరం ఉద్యోగుల కుటుంబాల కనీస అవసరాలకి సరిపోయే డబ్బులు పెన్షన్ రూపకంగా అందకపోవడం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఉద్యోగుల కుటుంబాలు సామాజిక ఆర్థిక భద్రత కరువై వీధుల్లో పడ్డాయి. ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలకి సీపీఎస్ గుదిబండగా మారింది.



### కొన్ని రాష్ట్రాలు ఓపీఎస్‌ను పునరుద్ధరించడంతో..

నూతన పెన్షన్ విధానాన్ని రూపొందించి అమలు చేసుకున్నప్పటి నుండి దేశవ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు పోరాటాలు ప్రారంభించాయి. ఉద్యోగుల ఆకాంక్షలను గుర్తించిన కొన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో సీపీఎస్ రద్దు అంశాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి ఎన్నికల్లో విజయం సాధించాక రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, జార?ండ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, రాష్ట్రాల్లోని బీజేపీయేతర రాష్ట్ర ప్రభుత్వాలు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించడం ప్రారంభించాయి. దీనివల్ల మిగతా రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెరగడం, కేంద్ర ప్రభుత్వంపై కూడా ఒత్తిడి పెరిగింది. దీంతో గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేయడం సాధ్యం కాదని, దాని స్థానంలో ఉద్యోగుల సంక్షేమం కోసం మేలైన పథకాన్ని తీసుకొస్తామని పార్లమెంట్లో ప్రక టించి కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి టీవీ సోమనాథన్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. సుదీర్ఘ సమీక్షల అనంతరం ఎన్‌పీఎస్‌లో చేయాల్సిన మార్పులపై యూపీఎస్‌ను సూచిస్తూ కేంద్ర ప్రభుత్వానికి సోమనాథన్ కమిటీ సిఫారసు చేసింది. ఇటీవల కేంద్ర క్యాబినెట్ యూనిఫైడ్ పెన్షన్ స్కీంను ఆమోదిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ యూపీఎస్ 2025 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. యూపీఎస్‌లో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా చేరితే అదనపు భారాన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు భరించాల్సి ఉంటుంది.

### యూనిఫైడ్ పెన్షన్ స్కీం

ఉద్యోగి పదవీ విరమణకు ముందు 12 నెలల్లో అందుకున్న మూలవేతన సగటులో 50% పెన్షన్ అందుతుంది. ఈ పెన్షన్‌కు కనీస సర్వీసు 25 ఏళ్లు ఉండాలి. పెన్షన్‌దారుడు మరణించాక వారి భాగస్వామికి 60% పెన్షన్ అందే అవకాశం ఉంది. ఉద్యోగికి అందించే కనీస పెన్షన్ 10000కు అర్హత సాధించాలంటే కనీస సర్వీస్ పది ఏండ్లు ఉండాలి. యుపీఎస్‌లో ప్రభుత్వ వాటా 14.5% నుంచి 18% పెరుగుతుంది. పాత పింఛను పథకంతో పోల్చుకుంటే ఈ యూపీఎస్‌లో ఎంప్లాయ్ కంట్రిబ్యూషన్ అదనంగా ఉంది. సొమ్ము షేర్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడం వల్ల భద్రత లేదు, పెన్షన్‌పై పీఆర్సీ అమలు లేకపోవడం భవిష్యత్‌లో ఉద్యోగికి వచ్చే పెన్షన్‌లో పెరుగుదల ఉండదు. ఉద్యోగుల సొమ్ము స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టి మ్యూచువల్ ఫండ్‌ల ద్వారా కార్పొరేట్లకు లాభార్జన చేకూరేలా చేస్తూ ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు నూతన ఒరవడిలో ఉద్యోగులు పోరాటాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉంది. ఓపీఎస్ ద్వారా మాత్రమే ఉద్యోగులకు సామాజిక ఆర్థిక భద్రత కలుగుతుంది. ఓపీఎస్ సాధించే వరకు పోరాటాలు చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులపై ఉంది. ప్రజల సంక్షేమం కోసం సంక్షేమ పథకాల అమలు చేస్తున్న పాలకులు, ఉద్యోగుల సామాజిక ఆర్థిక భద్రత కోసం ఓపిఎస్ అమలు చేయాలని గ్రహించాలి.

# ఆధునిక తెలుగు వైతాళికుడు గిడుగు

తెలుగు భాషా మాధుర్యాన్ని తెలుగు వారందరూ ఆస్వాదించి తరించాలి. కానీ, వందేళ్ల క్రితం ఈ పరిస్థితి లేదు. నాటి సాహిత్యంలో, పాఠ్య పుస్తకాలలో, ప్రసార మాధ్యమాలలో తెలుగు భాష కఠినమైన గ్రాంథిక రూపంలో ఉండేది. గ్రాంథిక భాషను పండితులు తప్ప విద్యార్థులు, సామాన్యులు అర్థం చేసుకోవడం చాలా కష్టంగా ఉండేది. ఈ విషయాన్ని అప్పట్లో గిడుగు రామమూర్తి గుర్తించారు. ఈ విధానం సరికాదనీ, తెలుగు భాషను మనం సాధారణంగా మాట్లాడే వ్యావహారిక భాషలోనే బోధించాలనీ, రాయాలనీ ఒక ఉద్యమాన్నే చేశారు. ఈ ఉద్యమమే వ్యవహారిక భాషోద్యమం. గిడుగు రామమూర్తి చేసిన ఎన్నో ఏళ్ళ పోరాటం, కృషి ఫలితంగానే నేడు మనం పాఠశాలల్లో, సమాచార, ప్రసార మాధ్యమాల్లో, సాహిత్యంలో వాడుక భాషను ఉపయోగిస్తున్నాం. 1863 ఆగస్టు 29న శ్రీకాకుళం జిల్లా పర్వతాలపేటలో జన్మించిన గిడుగు వెంకట రామమూర్తి, పర్లాకిమిడి మిడిల్ స్కూల్లో ఉపాధ్యాయునిగా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. ఆ రోజుల్లో గురజాడ అప్పారావు, రామమూర్తి సహాధ్యాయి.

### తెలుగు భాష ఇంత తేడాగా ఎందుకుంది?

వ్యవహారిక భాషోద్యమ ప్రారంభానికి ఓ ఆసక్తికర నేపథ్యం ఉంది. 1907 ప్రాంతంలో మద్రాసు, రాజమండ్రి ప్రాంతాల్లో జే.ఏ. యేట్సు అనే ఇంగ్లీషు దొర పాఠశాలల తనిఖీ అధికారిగా బాధ్యతలు నిర్వర్తించేవారు. ఆయన ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి పట్టభద్రుడై, ఉద్యోగం నిమిత్తం భారతదేశం వచ్చాడు. జే.ఏ. యేట్సు దొరకి తెలుగు నేర్చుకోవాలన్న ఆసక్తి ఉండేది. ఈ క్రమంలో పాఠశాలల్లో తెలుగు బోధించే విధానానికి, బయట తెలుగు మాట్లాడే విధానానికి చాలా తేడా ఉందని ఆయన గమనించాడు. పాఠ్యపుస్తకాల్లో ఉన్న తెలుగు, వ్యవహారిక భాషగా ఉన్న తెలుగు రెంటిలో ఎందుకు తేడా ఉందో అర్థం కాలేదు. ఇదే విషయాన్ని విశాఖపట్నంలో ఏ.వీ.ఎన్. కాలేజీ ప్రిన్సిపాల్‌గా ఉన్న పి.టి. శ్రీనివాస అయ్యంగారిని అడిగితే ఆయన గురజాడ, గిడుగులు దీనికి సమాధానం చెబుతారని అన్నారు. అప్పటికే గిడుగు వారు తెలుగు భాషా శాస్త్రవేత్తగా ఎంతో లోతైన విషయ పరిజ్ఞానాన్ని సంపాదించారు. గురజాడ, గిడుగులు, శ్రీనివాస అయ్యంగారు, యేట్సు దొర ఈ నలుగురి ఆలోచనల వల్ల వ్యావహారిక భాషోద్యమం ఆరంభమైంది. వ్యవహారిక భాషోద్యమాన్ని పూర్తిగా తన భుజానికెత్తుకొని ముందుకి తీసుకువెళ్లి విజయం సాధించేవరకు రామమూర్తి అవిశ్రాంతంగా కృషి చేసారు.



### అధునిక తెలుగు గిడుగు కృషి ఫలితం

అప్పటి స్కూలు, కాలేజీ పుస్తకాల్లో గ్రాంథికభాషే పాతుకుపోయింది. కొన్నిటిలో వీరేశలింగం గారు ప్రతిపాదించిన సరళ గ్రాంథికం కూడా వచ్చింది. గ్రాంథికం, వ్యవహారిక భాషలపై లోతైన పరిశోధన చేసిన గిడుగు రామమూర్తి. ఊరూరా ఉపన్యాసాలిస్తూ గ్రాంథికంలో ఏ రచయితా నిర్దిష్టంగా రాయలేదని నిరూపించాడు. 1919లో "తెలుగు" అనే మాసపత్రికను స్థాపించి తన శాస్త్రీయ వ్యాసాలతో, ఉపన్యాస పాఠాలతో అవిశ్రాంతంగా పోరాటం సాగించాడు. సాంప్రదాయవాదులు కొందరు వ్యవహారిక భాషా ఉద్యమాన్ని వ్యతిరేకించినప్పటికీ చివరిగా గిడుగు వారి అభిప్రాయంతో ఏకీభవించారు. 1924లో కాకినాడలోని ఆంధ్ర సాహిత్య పరిషత్తు అధికారికంగా వ్యావహారిక భాషపై నిషేధాన్ని ఎత్తివేసింది. ఇలా వాడుక భాషా బోధనా, రచనలను పండితులందరూ ఆమోదించారు. గిడుగు రామమూర్తి గారి కృషి కారణంగానే నేడు మనం పాఠశాలల్లో, సమాచార ప్రసారసాధనాల్లో, సాహిత్యంలో మాట్లాడే భాషను ఉపయోగించుకోగలుగుతున్నాం. తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన గిడుగు రామమూర్తి 1940, జనవరిరించుకొని వాడవాడలా తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకోవ 22న కన్ను మూశారు. గిడుగు జయంతిని పురస్కరించుకొని వాడవాడలా తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆయన కృషికి గొప్ప నివాళి. అక్కిరాజు ఉమాపతిరావు గిడుగు వ్యక్తిత్వాన్ని కొనియాడుతూ ఇలా అన్నారు.. "ఆయన స్థిత ప్రజ్ఞుడు, స్థిర సంకల్పుడు, వాజ్మి, మేధానిధి, పండితమౌళి, సాంప్రదాయ పరిరక్షకుడు, అభ్యుదయగామి".

# క్రీడలకు కరికులంలో చోటేది..

క్రీడలు, విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కీలకభూమిక పోషిస్తాయి. అటువంటి క్రీడలను అటు తల్లిదండ్రులు, ఇటు ప్రభుత్వాలు ప్రోత్సహించకపోవడంతో మన దేశం జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో పతకాలను సాధించడంలో వెనుకంజ వేస్తున్నది. ఇటీవల పారిస్ వేదికగా జరిగిన ఒలంపిక్స్‌లో మన దేశం అరకొరగా పతకాలు సాధించడం అందులోనూ స్వర్ణం సాధించకపోవడం నిరాశను కలిగిస్తున్న అంశం. జనాభా పరంగా మొదటి స్థానంలో ఉన్న దేశం పతకాలను సాధించడంలో రెండంకెల సంఖ్యను దాటకపోవడం ఆందోళనను కలిగిస్తున్నది. ఇటువంటి పరిస్థితులకు కారణం ఏమిటి? చిన్న చిన్న దేశాలు కూడా పతకాల వేటలో ముందంజలో ఉంటున్నాయంటే లోపం ఎక్కడుంది అన్న ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

### ఆటస్థలాలు లేని స్కూళ్లు..

స్వాతంత్ర్యం లభించిన తొలినాళ్లలోనే వ్యాయామ విద్య ప్రాధాన్యతను గూర్చి తారాచంద్ కమిటీ సూచించింది. ఆ తరువాత నియమించబడిన అనేక కమిటీలు కూడా క్రీడల ప్రాధాన్యతను నొక్కి చెప్పాయి. 2005లోని కరికులం ఫ్రేమ్ వర్క్, 2009లోని విద్యాహక్కు చట్టం కూడా ఆటపాటలతో కూడిన చదువులకే జైకొట్టాయి. కానీ ఆచరణలో మాత్రం ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెప్పకతప్పదు. 1994లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో-01 ప్రకారం ఆట స్థలం కలిగిన పాఠశాలకు మాత్రమే అనుమతులివ్వాలని నిర్దేశించినా నేడు యాభై శాతానికి పైగా పాఠశాలల్లో ఆట స్థలాలు లేవనేది నిర్వివాదాంశం. పట్టణ ప్రాంతాల్లోనైతే మెజారిటీ ప్రైవేటు పాఠశాలలు అపార్ట్‌మెంట్‌లలో, చిన్న చిన్న గదులలో నడుస్తున్నాయనేది అంగీకరించాల్సిన విషయమే. కనీసం నిలబడడానికి కూడా చోటు లేకపోవడం విడ్డూరం. ఇక సర్కారు బడుల విషయానికొస్తే అట స్థలాలు ఉన్నా చాలా పాఠశాలల్లో విద్యార్థులను ఆటల్లో సన్నద్ధం చేయడానికి సరిపడా వ్యాయామ ఉపాధ్యాయులు లేరు. అందుకే ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించేలా చర్యలు చేపట్టాలి. వ్యాయామ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌లో చోటు కల్పించాలి. విద్యా ప్రణాళికల్లో క్రీడలకు తగు ప్రాధాన్యాన్ని కల్పించాలి. అకడమిక్ క్యాలెండర్లో మిగితా సబ్జెక్టులకు కేటాయించిన విధంగా, క్రీడలకు కూడా సరిపడా పీరియడ్‌లు కేటాయించాలి. వివిధ క్రీడలలో విశేష ప్రతిభ కనబర్చిన క్రీడాకారుల గురించి విద్యార్థులకు తెలియజేసి వారిలో స్ఫూర్తిని నింపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.





### క్రీడలను ప్రోత్సహించేందుకు..

క్రీడలపై తల్లిదండ్రుల వైఖరిలో కూడా మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎంతసేపు చదువులే కాకుండా చదువులతో పాటు క్రీడల్లో కూడా పిల్లలను ప్రోత్సహించాలి. ఆటలు ఆడుకునేందుకు వారికి సమయమివ్వాలి. ఇటీవలి కాలంలో పిల్లలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించే ఆటలకు దురమవుతున్నారనేది అంగీకరించల్సిన నిజం. ఎంతసేపు మొబైల్ ఫోన్లలో గేమ్స్‌కు బానిసలవుతున్నారు. తద్వారా అనేక వ్యాధులకు గురవుతున్నారు. ఈ అలవాటు నుండి పిల్లలను బయటకు తీసుకురావాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైన ఎంతైనా ఉన్నది. ఇక స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా ద్వారా పాఠశాలల్లో విద్యార్థి నుండి వసూలు చేస్తున్న మొత్తాన్ని అన్ని మేనేజ్మెంట్ల పాఠశాల నుండి ఖచ్చితంగా వసూలు చేసి ఆ మొత్తాన్ని మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో టోర్నమెంట్లు నిర్వహించి రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి. ప్రతి మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణాలలో యువతకు శిక్షణ ఇప్పించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర దేశాల మాదిరిగా బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి. యువ క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వాలు కార్యక్రమాలు రూపొందించాలి. అంతర్జాతీయ స్థాయిలో స్పోర్ట్స్ యూనివర్సిటీని, ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో స్పోర్ట్స్ స్కూల్‌ని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం ముదావహం. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఖేలో ఇండియా తరహాలో నూతన కార్యక్రమాలను ప్రవేశపెట్టి క్రీడాకారులను పోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కోరుకుందాం.

## నా చిరుతిండి ఖర్చు రూ.25 లక్షలని తప్పుడు రాతలు రాశారు




**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేడు కోర్టుకు హాజరయ్యారు. కొంతకాలం క్రితం ఓ దినపత్రికలో 'చినబాబు చిరు తిండి రూ. 25 లక్షలు అండి' అనే టైటిల్ తో ఓ కథనం ప్రచురితమైంది. ఆ సందర్భంలో తనపై అసత్య కథనాలతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని నారా లోకేష్ ఆ దినపత్రిక పై కోర్టులో పరువునష్టం దావా వేశారు. అయితే వివిధ కారణాలవల్ల ఈ కేసు విచారణ వాయిదా పడుతూ వచ్చింది. నేడు ఈ కేసు విచారణ ప్రారంభం కావడంతో నారా లోకేష్ గురువారం కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను సొంత ఖర్చులకు ప్రభుత్వ సొమ్మును ఏనాడు వినియోగించుకోలేదని తెలిపారు. అలాంటిది చిరుదిండి ఖర్చు 25 లక్షలు అని తప్పుడు రాతలు రాశారని మండిపడ్డారు. మీడియా అనేది బాధ్యతగా ఉండాలని హితువు పలికారు నరా లోకేష్. ఇదిలా ఉంటే.. వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా భూ ఆక్రమణలు జరిగాయని అన్నారు లోకేష్. ఎక్కడ ఎన్ని ఎకరాల అక్రమాలు జరిగాయో త్వరలోనే వెల్లడిస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం వైఖరి వల్ల రాష్ట్రం నుంచి పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయని.. ఇప్పుడు చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యాక పారిశ్రామికవేత్తలు మళ్లీ ఏపీకి వస్తున్నారని తెలిపారు.

## హైడ్రా పేరుతో వేధిస్తే..: ఈటల రాజేందర్ హెచ్చరిక



**హైదరాబాద్, :** హైదరాబాద్ నగరంలోని చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములను ఆక్రమించిన అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే చెరువులు, నాలాలను ఆక్రమించిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. ఇంకా ఆ ప్రక్రియ కొనసాగుతోంది. ఆక్రమ నిర్మాణాలకు నోటీసులు కూడా జారీ చేస్తోంది. హైడ్రా చర్యలపై ప్రశంసలతోపాటు రాజకీయ విమర్శలు కూడా వస్తున్నాయి. తాజాగా, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ హైడ్రాపై కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా అంటే ఓ డ్రామా అంటూ ఘాటుగా స్పందించారు. ఒక మంత్రిగానో, ఐదేళ్లపాటు సరైన ఎంపీ గానూ పనిచేస్తే సీఎం రేవంత్ రెడ్డికి పేదోళ్ల బాధ తెలిసేదని అన్నారు. బఫర్ జోన్‌లో ఉన్నారంటూ 40 ఏళ్ల తర్వాత పేదోళ్ల ఇళ్లకు నోటీసులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఇప్పుడేదో కొత్తగా ఉద్ధరిస్తున్నారంటూ నాగేశ్వరరావు లాంటి విశ్లేషకులు పొగడటం సరైంది కాదన్నారు. పేదోళ్ల జోలికొస్తే తాము ఊరుకోమని, కబడ్ధార్ అంటూ ఈటల రాజేందర్ హెచ్చరించారు. కంటోన్మెంట్ హస్మత్ పేట్ చెరువు ప్రాంతంలో నివసిస్తున్న నిరుపేదలకు రెవెన్యూ శాఖ జారీ చేసింది. దీంతో అక్కడ ఉన్నవారు కన్నీళ్లు పెడుతూ పరిస్థితిని వివరించారని ఈటల రాజేందర్ తెలిపారు. పేదల జోలికి వచ్చిన ఏ ప్రభుత్వాలు నిలవలేదన్నారు ఈటల రాజేందర్. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పట్టాలు ఇచ్చారు. ఇళ్ల నిర్మాణాలకు వారికి అనుమతులు ఇచ్చారు. ఇప్పుడెందుకు హైడ్రా పేరుతో డ్రామా చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో నిరుపేదల ఇళ్లు కూల్చాలని చూస్తే ఊరుకోబోమని హెచ్చరించారు.

## హత్యాచార ఘటన వేళ.. బెంగాల్ అసెంబ్లీ ప్రత్యేక సెషన్



కోల్‌కతా: జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేస్తోంది. దీనిపై విపక్షాలు, పలు సంఘాలు చేస్తోన్న నిరసనలతో మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి నెలకొని ఉంది. ఈ సమయంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం.. అసెంబ్లీ ప్రత్యేక సెషన్‌కు పిలుపునిచ్చింది. సోమవారం నుంచి ఈ సమావేశాలు ప్రారంభం కానున్నాయని తెలిపింది. అత్యాచారానికి పాల్పడిన దోషులకు మరణశిక్ష విధించేలా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించేందుకు ఈ ప్రత్యేక సెషన్‌ను నిర్వహించనున్నారు. సమావేశాల్లో భాగంగా రెండోరోజు ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు స్పీకర్ బిమన్ బెనర్జీ వెల్లడించారు. "బిల్లు పేరేంటో ప్రస్తుతానికి నాకు తెలీదు. కానీ మంగళవారం దీనిపై చర్చ జరుగుతుంది. ఆ ప్రత్యేక సమావేశాలను పొడిగించే అవకాశమూ ఉంది" అని తెలిపారు. ఈ బిల్లు గురించి బుధవారం మమతా బెనర్జీ ప్రస్తావించిన సంగతి తెలిసిందే. అత్యాచార ఘటనలను ప్రభుత్వం ఏమాత్రం సహించబోదని దీదీ స్పష్టం చేశారు. ప్రస్తుతమున్న చట్టాలను సవరించి, అత్యాచార నిందితులకు మరణ శిక్ష పడేలా అసెంబ్లీలో వచ్చేవారం బిల్లును ప్రవేశపెడతామని ప్రకటించారు. ఆ బిల్లును గవర్నర్ ఆమోదం కోసం పంపుతామని, దానికి ఆమోదం లభించకపోతే.. రాజ్‌భవన్ బయట నిరసన తెలుపుతామని హెచ్చరించారు. అత్యాచార నిందితులకు మరణ శిక్ష విధించేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు శనివారం నుంచి రాష్ట్ర స్థాయిలో తృణమూల్ పార్టీ ఉద్యమం చేపడుతుందని ప్రకటించారు. కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం ఘటనను నిరసిస్తూ ఆందోళన చేపట్టిన జూనియర్ వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని ఆమె కోరారు.

## 'హైడ్రా' నోటీసులు ఇవ్వదా



హైదరాబాద్: భూకబ్జాదారుల గుండెల్లో హైదరాబాద్ డిసాస్టర్ రెస్పాన్స్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) గుబులు పుట్టిస్తోంది. హైడ్రా కమిషనర్ ఎ.వి రంగనాథ్ 'సాక్షి' మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు. హైడ్రాకు నోటీసులు ఇవ్వాల్సిన పనిలేదని స్పష్టం చేశారు. "హైడ్రాకు ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. రాజకీయంగా ఎవరిపైనా కక్ష సాధించాల్సిన అవసరం మాకు లేదు. కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసినట్లు సమాచారం ఉంటే ఇవ్వండి. వాటిని కూడా కూల్చేస్తాం. హైదరాబాద్‌లో చెరువుల ఆక్రమణ వల్లే వరదలు. మూడు నాలుగేళ్లలో చెరువుల ఆక్రమణ భారీగా పెరిగింది." అని హైడ్రా కమిషనర్ పేర్కొన్నారు. స్కూల్స్, కాలేజీల విషయంలో ఆక్రమణలు రుజువైతే చర్యలు ఎప్పుడు ఉంటాయి?. ఓవైసీ కాలేజీని కూల్చేస్తారా?. రాజకీయంగా ఎలాంటి ఒత్తిడి ఉంది. నాగార్జున ఆక్రమణలు చేశారా? కూల్చివేతల అంశంలో పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారాయన హైడ్రాపై పలు సందేహాలను రంగనాథ్ నివృత్తి చేశారు. హీరో నాగార్జున సినిమాలు చూస్తానన్న ఆయన.. ఇంకా ఏమన్నారో.. పూర్తి ఇంటర్వ్యూలో చూడొచ్చు..

# అంబేడ్కర్‌ని మీరు అర్థం చేసుకోలే..!



వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమం భారతదేశంలో అనేక ఆర్థిక రాజకీయ పోరాటాలు చేసింది. ఇందుకోసం ఎందరో నాయకులు తమ జీవితాలను త్యాగం చేశారు. అయితే భారతదేశంలో అస్పృశ్యత నివారణ విషయంలో, కుల నిర్మూలన విషయంలో వారు నిర్దిష్టమైన కార్యక్రమాలతో ముందుకు వెళ్లలేకపోయారు. కారణం.. కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రధానంగా అగ్రకుల, అగ్రవర్ణ ఆధిపత్యం కొనసాగుతూ రావడం. ముఖ్యంగా కమ్యూనిస్టులు హిందూ మతోన్మాదాన్ని ఎదిరిస్తున్నారు. కానీ హిందువులుగా జీవిస్తున్నారు. కులాన్ని నిర్మూలించకుండా వర్గ విప్లవం విజయవంతం కాదని డా.బి.ఆర్.అంబేడ్కర్ ఆనాడే చెప్పాడు.

కులభావం పోతేనే వర్గ విముక్తి!

అంబేడ్కర్ సామాజిక, ఆర్థిక శాస్త్రంలో అంతర్జాతీయ స్థాయిలో అధ్యయనం చేసిన మేధావి. ఆయన భారత దేశంలో కార్మిక వర్గం, కర్షక వర్గం ఒక వర్గంగా రూపొందాలి అంటే వారిలోని కులభావం హిందూమత భావం తప్పక ముందు నిర్మూలించాలి. అంటే ఆర్థిక పోరాటానికి ప్రతి అడుగులో కులం, మతం, వర్ణం, ఆచారం, సంప్రదాయం, మూఢత్వం అడ్డు వస్తాయని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీలలోని నాయక వర్గం హిందూమత భావ జాలంలో ఉన్నంతకాలం వారు భారతదేశంలో ఏ రకమైన పరిణామాన్నీ తీసుకురాలేరని అంబేడ్కర్ స్పష్టంగా చెప్పారు. భారతదేశంలో హిందూ వాదానికి ప్రత్యామ్నాయంగా బౌద్ధ ధర్మాన్ని స్వీకరించాలని కూడా చెప్పారు. ఈ విషయాన్ని కమ్యూనిస్టులు పట్టించుకోలేదు. ఈ విషయంగా అంబేడ్కర్ కమ్యూనిస్టులతో, సోషలిస్టులతో వాదిస్తూ ఇలా అన్నారు.

కులం ఉంటే ప్రజలు ఏకమవుతారా?

నా ఉద్దేశాన్ని మీకు ఇంకా విపులంగా చెప్పాలంటే సోషలిజాన్ని సాధించడంలో సాధక బాధకాలు అన్నిటినీ పూర్తిగా వివరించవలసి ఉంది. సోషలిస్టులు ఉద్దేశించిన ఆర్థిక సంస్కరణలు ఎప్పుడు ఎలా సాధ్యపడుతుంది? విప్లవం ద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకుంటేనే గాని అది సాధ్యం కాదన్నది స్పష్టమే కదా. ఆ అధికారాన్ని చేజిక్కించుకొనేవాళ్లు కార్మికవర్గం (ప్రొలిటేరియట్) ప్రజలై ఉండాలి. అయితే ఇక్కడ నేను అడిగే మొదటి ప్రశ్న విప్లవం తేవడానికి ఇండియాలోని కార్మికవర్గ ప్రజలంతా ఏకం అవుతారా? ఆ విప్లవానికి ప్రజల్ని ప్రేరేపించే శక్తి ఏది? నా దృష్టిలో అట్టి శక్తి ఒక్కటే. అది ఏదంటే తనతో పాటు విప్లవంలో పాల్గొంటున్న మరొక వ్యక్తి పట్ల సంపూర్ణ విశ్వాసం. తక్కిన విషయాలన్నీ మామూలుగా ఉన్నప్పుడు ఒక మనిషి తాను ఏ వ్యక్తితో కలసి విప్లవంలో పాల్గొంటున్నాడో ఆ వ్యక్తితో సమానత్వం, సౌభ్రాతృత్వం, అన్నిటినీ మించి న్యాయం అనే భావాల సహజ ప్రేరణతో పోరాడగలడనే ప్రగాఢ విశ్వాసం ఆ మనిషికి ఉండవలసి ఉంది. కార్మిక వర్గం అంతా కలిసి ఏకం కాకపోతే, ఏకముఖంగా పోరాడడానికి ఉద్యమించకపోతే విప్లవం ఎలా రాగలదు?

కుల వ్యవస్థ మహా కందకం!

కుల వ్యవస్థ రక్షణార్థం కొందరు జీవశాస్త్రాధారమైన ఒక మహా కందకాన్ని నిర్మించారు. వాళ్లు చెప్పేదేమిటంటే జాతి, రక్తం స్వచ్ఛతను కాపాడటం కోసం కుల వ్యవస్థ ఏర్పాటు చేయబడిందని చెప్పారు. ఈ వాదం ఎంత హాస్యాస్పదమో ఎత్నాలజిస్టులు (నరసంతతి శాస్త్రజ్ఞులు) చెప్పేదాన్ని గమనిస్తే తెలుస్తుంది. ప్రపంచంలో ఏ మూల చూసినా అన్ని జాతులలోనూ సాంకర్యం జరుగుతూనే వచ్చిందనీ ఈ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. ముఖ్యంగా ఇండియాలోని ప్రజల విషయంలో ఇది పరమ యధార్థం. కులం మూలాలు అర్థం కావాలంటే డా.బి.ఆర్.అంబేడ్కర్‌ని ముందు అంగీకరించాలి. ఆయన ఆలోచన విధానమే మనకు కులనిర్మూలన మార్గాన్ని, కుల నిర్మూలన సిద్ధాంతాన్ని, కుల నిర్మూలన ఆచరణను పరిపుష్టం చేస్తున్నాయి. అందుకే ఇంతవరకు కమ్యూనిస్టు పార్టీలు అంబేడ్కర్ ఫోటోనే వారి కార్యాలయంలో ఆవిష్కరించనంతా సిద్ధాంత అస్పృశ్యతను పాటిస్తున్నారు. వారికి చందాలిచ్చే రైతుల పేరుతో వున్న భూస్వాములు, లక్షల జీతాన్ని ఇచ్చే టీచర్ల తరుపునే ఎక్కువ పోరాడుతున్నారు. అందుకే ఎక్కువ మంది అభ్యర్థులను గెలిపించుకోలేకపోతున్నారు. ఇప్పటికీ దళిత కార్మికులు అక్కడ వెట్టి చాకిరిలోనే వున్నారు. వారికి నాయకత్వాన్ని ఇవ్వడం లేదు. వారిలో గుణాత్మకమైన మార్పు రావాలి. వారు ఏమి చెప్తున్నారో అది చేయాలి. మన పిల్లలు, కుటుంబాలను ఉద్యమంలో ఏకీకరించకుండా మనం వృద్ధులం అయిపోతున్నా నాయకత్వాలు వదలకుండా ఉండే స్వభావం నుంచి బయటపడాల్సిన అవసరం ఉంది. మనకు సిద్ధాంత బలం లేకపోతే హిందూ భావజాలం నుంచి బయటపడకపోతే కుల నిర్మూలన సమాజాన్ని నిర్మించలేమని వారు తెలుసుకోవాలి. వారు విశ్లేషణను కూడా విమర్శగా తీసుకొని 100 నోళ్లతో సమాధానాన్ని చెప్పే విధానాన్ని కూడా మార్చుకోవాలి.

సకాల మరణాలు, త్యాగాల మరణాలు..

కమ్యూనిస్టులలో వున్న బ్రాహ్మణులంతా సకాల మర ణాన్నే చెందుతున్నారు. దళితులు బహుజనులు మాత్రమే త్యాగాలతో మరణిస్తున్నారు. అయితే భారత కమ్యూనిస్టు ఉద్యమం కులానికి భారత సమాజంలో ఉండే పట్టు విషయంలో సరైన అంచనాతో ఉద్యమాన్ని నడపలేదు. తెలంగాణా, శ్రీకాకుళం పోరాటాలు జరిగిన ప్రాంతాల్లో కులం వేళ్లు తెగలేదు. అస్పృశ్యత భావం రూపుమాయలేదు. అనేక సందర్భాల్లో కమ్యూనిస్టు ఉద్యమకారుల రచనల్లో దళితుల పరిస్థితులను గూర్చి విశ్లేషించడం జరిగింది. తరిమెల నాగిరెడ్డి గారి 'తాకట్టులో భారతదేశం'లోను, పుచ్చలపల్లి సుందరయ్య గారి, దేవులపల్లి గారి "తెలంగాణా పోరాట చరిత్ర"ల్లోను దళితుల స్థితిగతులపై కొన్ని భాగాలు వ్రాశారు.

పార్టీలకు మిగిలిన నాయకులు..


అయితే ఈ అస్పృశ్యత, కులం నిర్మూలనలను ఒక పాలసీగా తీసుకొని పని చేయకపోవడం వలన సొంత కుటుంబాల్లో, సొంత కులాల్లోనే పెళ్లిళ్లూ జరుగుతూ రావడంతో నాయకులు పార్టీలకు మిగిలిపోయారు. అందుకే ఈనాడు కమ్యూనిస్టు ఉద్యమం తమకు తాము పునశ్చరణ చేసుకున్నది. అస్పృశ్యత నిర్మూలనా, కుల నిర్మూలనా సిద్ధాంతాలను, కార్యక్రమాల ప్రధాన వైవిధ్యంగా స్వీకరించి అంబేడ్కర్‌ని ఆధునిక సిద్ధాంతకర్తగా అన్వయించుకుంది. పునర్ వివేచనతో ముందుకు నడిస్తే లక్షలాది మంది క్యాడర్ కార్యకర్తలున్న కమ్యూనిస్టు ఉద్యమం భారతదేశ సాంఘీక, సాంస్కృతిక విభాగాల్లో రాబోయే దశలలో పెనుమార్పులు తీసుకురావడానికి చారిత్రక చోదక శక్తి అవుతుందని దళిత ఉద్యమం, అంబేడ్కర్ ఉద్యమం బలంగా నమ్ముతున్నాయి. అలాగే లౌకికవాదులు, ప్రజాస్వా మ్య వాదులు కూడా బలంగా నమ్ముతున్నారు. చరిత్రలో పునర్ వివేచనే పునర్ జీవనోధ్యాయానికి నిర్దిష్టమైన మార్గాన్ని రూపొందిస్తుంది అని డా. బి.ఆర్.అంబేడ్కర్ ఆలోచనలో కమ్యూనిస్టు ఉద్యమం నడవాలని ఈ చారిత్రక సందర్భంలో సహృదయంతో, సముత్తేజంతో, సమన్వయ దృష్టితో కోరుతున్నాం. చరిత్రను మార్చేది ప్రజలే.

# 'హైడ్రా'మా కాకూడదు



'ఇప్పటిదాకా ఒక లెక్క. ఇప్పటి నుంచి మరో లెక్క' అన్నట్టుగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఒక విషయంలో దూకుడుగా వ్యవహరిస్తోంది. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో చెరువులు, కుంటలను ఆక్రమించి పలు నిర్మాణాలు చేపట్టిన కబ్జారాయుళ్ల భరతం పడుతోంది. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా) పేరిట ఓ సంస్థను ఏర్పాటు చేసిన సర్కారు శరవేగంతో అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తోంది. సీనియర్ ఐపీఎస్ రంగనాథ్ నేతృత్వంలోని ఈ సంస్థ సినీనటుడు నాగార్జునకు చెందిన ఎన్- కన్వెన్షన్‌తోపాటు కాంగ్రెస్ సీనియర్ నేత పల్లంరాజు, మరికొందరు బడా బాబులు బఫర్ జోన్లు, ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మించిన పలు అక్రమ నిర్మాణాల పని పట్టిన సంగతి విదితమే. ఇదే ఊపులో జన్వాడలో మాజీ మంత్రి కేటీఆర్కు చెందినదిగా చెప్పుకుంటున్న ఫామ్ హౌస్ను కూడా రేపోమాపో కూల్చేస్తారనే ప్రచారం ఊపందుకుంది. ప్రతిగా ఆయన కూడా సీఎం రేవంత్‌తోపాటు మంత్రి పొంగులేటి, కాంగ్రెస్ సీనియర్లు మధుయాష్కీ గౌడ్, వివేక్, పట్నం మహేందర్రెడ్డి తదితరులకు చెందిన పలు నిర్మాణాలు కూడా చెరువులను ఆక్రమించి కట్టినవేనంటూ ఆరోపిం చటం మాటల యుద్ధానికి దారితీసింది. కాంగ్రెస్ నేతలు సైతం 'నిబంధనలకు విరుద్ధంగా మా నిర్మాణాలుంటే దగ్గరుండి మరీ కూల్చివేయిస్తాం' అంటూ ప్రతి సవాళ్లు విసురుకోవటం ఇప్పటిదాకా జరిగిన కథ. వాస్తవానికి ఉమ్మడి రాష్ట్రంలో ఒక్క హైదరాబాద్లోనే కాకుండా అనేక జిల్లాలు, మున్సిపాల్టీల్లోని చెరువులు, కుంటలు, నాలాలు కబ్జాకు గురయ్యాయన్నది కాదనలేని సత్యం. తెలంగాణ వచ్చిన తర్వాత వీటన్నింటినీ రక్షిస్తాం, పరిరక్షిస్తామంటూ కేసీఆర్ సర్కారు గొలుసుకట్టు చెరువుల కోసం 'మిషన్ కాకతీయ'ను చేపట్టింది. దాంతో ప్రయోజనాలు ఒనగూరినా 'కమీషన్ కాకతీయ' అనే అపవాదును కూడా మూటగట్టుకోవటం కొసమెరుపు. హైదరాబాద్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ కిందికి వచ్చే ప్రాంతంలో చెరువును అక్కినేని నాగార్జున ఆక్రమించి ఎన్-కన్వెన్షన్ను నిర్మించారనే ఆరోపణలతో దాన్ని కూల్చివేసేందుకు అప్పట్లో బుల్డోజర్లు సైతం వెళ్లాయి. కానీ ఏం జరిగిందో తెలియదుగానీ అవి వెంటనే వెనక్కి వచ్చేశాయి. అప్పటి నుంచి ఇప్పటి దాకా పదేండ్ల కాలంలో దాన్ని ఎవ్వరూ ముట్టుకోలేదు. అంతేకాదు ఇప్పుడు హైడ్రా కూల్చేస్తామని చెబుతున్న అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన అనేకమంది నేతల అక్రమ నిర్మాణాలకు కూడా బీఆర్ఎస్ హయాంలోనే అనుమతులొచ్చిన విషయాన్ని మనం గుర్తెరగాలి. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో 'అందరూ శాఖాహారులే అయితే.. రొయ్యల బుట్ట ఎలా మాయ మైంది' అన్నట్టు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలందరూ 'మావి అక్రమ నిర్మాణాలైతే దగ్గరుండి కూల్చేయిస్తాం' అని చెప్పటం వింతల్లో మరీ వింతలాగా ఉంది. అందరూ చెరువు శిఖం భూములు, ఎఫ్టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపడితే ఎంఐఎం ఓవైసీ సోదరులు ఏకంగా సల్కం చెరువులోనే విద్యా సంస్థను నెలకొల్పటం పలు వివాదాలకు తావిచ్చింది. ఈ క్రమంలోనే హైడ్రా కమిషనర్ రంగనాథ్' మాకు అక్బరుద్దీన్ అయినా ఒకటే, మల్లారెడ్డి అయినా ఒకటే' అని చెప్పటం సామాన్యుల్లో ఆ సంస్థ పట్ల విశ్వసనీయతను పెంచింది. అందుకే హైదరాబాద్లో మాదిరిగానే రాష్ట్రమంతటా కబ్జాలకు గురైన చెరువులు, కుంటలను కాపాడాలి, అందుకోసం హైడ్రా తరహాలోనే ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేయాలనే డిమాండ్లు ఊపందుకున్నాయి. అంటే నీటి వనరుల ఆక్రమణలతో హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వరకూ ప్రజలు ఎంతగా విసిగిపోయారో, ఎన్ని ఈతి బాధలు పడ్డారో అర్థం చేసుకోవచ్చు. అయితే హైడ్రాపై 'అదేముందిలే, మబ్బుల్లో పుట్టి మబ్బుల్లోనే పోతుంది' అనే రాజకీయ విమర్శలు కూడా వెల్లువెత్తుతుండటం గమనార్హం. కాంగ్రెస్, ఇంకా చెప్పాలంటే ముఖ్యమంత్రి రేవంత్ తన రాజకీయ ప్రత్యర్థులను లొంగదీసుకునేందుకు, వారి ఆర్థిక మూలాలను దెబ్బతీసేం దుకే ఈ సంస్థను ఏర్పాటు చేశారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి. ఇలాంటి వ్యాఖ్యానాలు, కామెంట్లన్నింటికీ చెక్ పెట్టాలంటే ఆక్రమణదారులు ఎంతటివారైనా సరే, వదిలిపెట్టకుండా కూల్చివేతలు కొనసాగించటం ద్వారా హైడ్రా తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుంది. రాజకీయ ప్రమేయం కాని, లేని నిఖార్సయిన సంస్థ అనే విధంగా అది తన సత్తా చాటాలి. తద్వారా ఇది పొలిటికల్ 'హైడ్రా'మా కాదని చెప్పగలగాలి. అలా చాటగలిగినప్పుడే ప్రభుత్వానికి, హైడ్రాకు ప్రజల మద్దతు ఉంటుంది. హైడ్రాతో సంబంధం లేకపోయినా హైదరాబాద్లోని మూసీ పరివాహక ప్రాంతంలో నాలాల పక్కనున్న పన్నెండు వేల కుటుంబాలను కూడా తరలించనున్నారనే వార్తలు వెలువడుతున్న వేళ వారందరికీ నష్టపరిహారం, పునరా వాసం తదితరాంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కరించాల్సిన అవసరముంది.

# కటకటాల్లో టెలిగ్రామ్ చీఫ్



ఆయనేమీ అమెరికా సైనికుల అకృత్యాలను ఆన్‌లైన్‌లో రచ్చకీడ్చిన జులియన్ అసాంజ్ కాదు. దేశదేశాల్లోని కోట్లాదిమంది పౌరులపై నిఘా ఉంచుతున్న అమెరికా జాతీయ భద్రతా సంస్థ (ఎన్ఎస్ఏ) తీరుతెన్నులను బట్టబయలు చేసి రష్యాలో తలదాచుకుంటున్న ఎడ్వర్డ్ స్నోడెన్ కాదు. ఆయన వేలాది కోట్ల డాలర్ల విలువైన అతి పెద్ద మెసేజింగ్ సంస్థ టెలిగ్రామ్ వ్యవస్థాపకుడు, సీఈఓ పావెల్ ద్యురోవ్. రెండు రోజుల క్రితం ఫ్రాన్స్ పోలీసులు పారిస్‌లో ఆయన్ను అరెస్టు చేసి నిర్బంధించారని తెలియగానే ట్విటర్, టెస్లా సంస్థల అధిపతి ఎలాన్ మస్క్ ఖండించారు. పావెల్ విడు దల కోసం ట్విటర్ వేదికగా 'ఫ్రీ పావెల్' ఉద్యమాన్ని ప్రారంభించారు. ప్రపంచాధినేతల్లో ఎంతో పలుకుబడిగల మస్క్ గతంలో ఎప్పుడూ ఇలాంటి వివాదాల జోలికిపోలేదు. ఆరు నూరైనా... ఎలాంటి పర్యవసానాలూ, పరిణామాలూ ఎదురైనా పౌరుల భావప్రకటనా స్వేచ్ఛ ఉండితీరాలని వాదించటంలో పావెల్‌కి ఎవరూ సాటిరారు. నిజానికి అది వివాదాస్పదం కావటంతోనే అతను జైలుపాలయ్యాడు. కారణాలు వెల్లడి కాకపోయినా పసివాళ్లతో రూపొందించిన బూతుచిత్రాల పంపిణీకీ, మాదకద్రవ్య ముఠాల కార్యకలాపాలకూ, ఉగ్రవాద కార్యకలాపాలకూ, అక్రమమార్గాల్లో ద్రవ్య చలామణీకీ టెలిగ్రామ్ అవకాశమిస్తోందన్నది చాన్నాళ్లుగా ఉంటున్న అభియోగాల సారాంశం. భావప్రకటనా స్వేచ్ఛకు ఏమేరకు హద్దులుండాలి... దానివల్ల ఎదురయ్యే దుష్పరిణామాలకు బాధ్యులెవరు... ఈ విషయంలో ప్రభుత్వాల ప్రమేయాన్ని ఎంతవరకూ అనుమతించాలి వంటి ప్రశ్నలు ఎప్పటినుంచో అందరినీ వేధిస్తున్నాయి. ఇప్పుడు పావెల్ అరెస్టుతో అవి మరింత ప్రము ఖంగా చర్చకొస్తున్నాయి. పావెల్ రష్యా పౌరుడని పేరునిబట్టి ఎవరైనా గుర్తుపడతారు. అయితే ప్రస్తుతం ఆయనకు ఫ్రాన్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) దేశాల పౌరసత్వం ఉంది. అసమ్మతిని అణిచేయటంలో సిద్ధహస్తుడైన రష్యా అధ్యక్షుడు పుతిన్ చాన్నాళ్లుగా అతన్ని బంధించాలని ప్రయత్నిస్తున్నారు. పావెల్‌ను అప్పగించాలని, కనీసం మాట్లాడటానికి అనుమతించాలని తాజాగా ఫ్రాన్స్‌ను రష్యా డిమాండ్ చేస్తోంది. 2011లో రష్యా నిర్వహించిన ఎన్నికలు పూర్తిగా బోగస్ అంటూ బయ ల్దేరిన 'మంచు విప్లవం' (స్నో రివల్యూషన్) దేశం నలుమూలలా విస్తరించటానికి పావెల్ దోహద పడ్డాడు. ఆ క్రమంలో ఏర్పడిన మెసేజింగ్ యాప్ కాస్తా తర్వాతకాలంలో టెలిగ్రామ్‌గా రూపుదిద్దు కుంది. పావెల్ ఉక్రెయిన్‌లో రష్యా దురాక్రమణను ఖండించే అభిప్రాయాలకు చోటిచ్చాడు. అంతేకాదు... ఇజ్రాయెల్ గాజాలో సాగిస్తున్న అకృత్యాలను బట్టబయలు చేసే వీడియోలను వెల్లడించేందుకు అనుమతించాడు. ఇతర దిగ్గజ సంస్థలు మొహం చాటేసిన ఈ అకృత్యాలు టెలి గ్రామ్ లేకపోతే బాహ్య ప్రపంచానికి బహుశా తెలిసేవి కాదు. వాట్సాప్ వంటి ఇతర సంస్థలకు లేని వెసులుబాటు- రెండు లక్షలమందితో గ్రూప్ నిర్వహించటం- టెలిగ్రామ్‌లోనే సాధ్యం. అయితే ఇందువల్ల అనర్థాలు తలెత్తటం కూడా వాస్తవం. ఆమధ్య పారిస్, బెర్లిన్ నగరాల్లో పేలుళ్లకు, దాడులకు ఉగ్రవాద సంస్థ ఐఎస్ టెలిగ్రామ్ యాప్‌ను వాడుకుంది. ఆ తర్వాత సంస్థ సాంకేతిక సిబ్బంది దాన్ని కట్టడిచేశారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటీయని వ్యవస్థ ఏర్పర్చు కోవాలని, నేరగాళ్ల ఆనుపానులు ఎప్పటికప్పుడు తమకు అందించాలని అనేక దేశాలు టెలిగ్రామ్‌ను కోరుతున్నాయి. యూరప్ దేశాలు ఈయూ డిజిటల్ సర్వీసుల చట్టాన్ని రెండేళ్ల క్రితం తీసు కొచ్చాయి. పర్యవసానంగా చాలా మాధ్యమ సంస్థలు దారికొచ్చాయి. కృత్రిమ మేధ (ఏఐ) ఆధా రంగా 'అవాంఛిత' సందేశాలను జల్లెడ పడుతున్నాయి. వాటిని నిలిపేస్తున్నాయి. అయితే సమస్యే మంటే... ఈ వంకన అనేక మాధ్యమాలు సహేతుకమైన అసమ్మతికి కూడా తలుపులు వేస్తున్నాయి. నియంతలకు వంత పాడుతున్నాయి. కొన్ని సంస్థలైతే సంకేత నిక్షిప్త సందేశాల(ఎన్‌క్రిప్షన్)కు అవకాశమున్నదని పైకి చెబుతూ తమ వినియోగదారుల ఆనుపానులు తెలుసుకోవటానికి ప్రభు త్వాలకు అవకాశమిస్తున్నాయి. కానీ టెలిగ్రామ్ లొంగటం లేదు. ప్రతి దేశంలోనూ స్థానిక చట్టాల లొసుగులను వాడుకుని బయటపడుతోంది. అలాగని తన వేదికపై వినియోగదారులు పరస్పరం పంపుకునే సందేశాలు టెలిగ్రామ్‌కు తెలియక కాదు. వాటిని అవసరమనుకున్నప్పుడల్లా చూస్తోంది. భావప్రకటనా స్వేచ్ఛకూ, బాధ్యతకూ మధ్య సన్నని విభజన రేఖ ఉంటుంది. స్వేచ్ఛ మాటున వదంతులు సృష్టించటం, అల్లర్లకు ఆజ్యం పోయటం ఎవరు చేసినా తప్పే అవుతుంది. అలాంటి వారు చట్టం ముందు తలవంచాల్సిందే. ఆ మధ్య గోరక్షణ పేరుతో బృందాలు ఏర్పడి వ్యక్తులను కొట్టిచంపిన ఉదంతాలు పెరిగాక సందేశాల పంపిణీపై వాట్సాప్ అనేక పరిమితులు విధించింది. మన దేశంలో టెలిగ్రామ్‌కు 50 లక్షలమంది చందాదారులున్నారు. మాదకద్రవ్యాలు, జూదం, బెది రించి డబ్బులు గుంజుకోవటం వంటి కార్యకలాపాలకు అది వేదిక వుతున్నదని మన ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఇటీవల నీట్ ప్రశ్నపత్రాల లీకు పుణ్యం టెలిగ్రామ్‌దే. కేంద్ర హోంశాఖ నేతృత్వంలోని ఇండియన్ సైబర్ క్రైం కో-ఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) ఆ వ్యవహారాలపై దృష్టి సారించింది. ఇది ఒక కొలిక్కి వస్తే టెలిగ్రామ్ నిషేధానికి కూడా గురికావొచ్చన్నది విశ్లేషకుల అంచనా. ఏదేమైనా తనవల్ల సమాజానికి నష్టం కలుగుతున్నదని గ్రహించాక టెలిగ్రామ్ బాధ్యత గుర్తెరగవలసింది. కనీసం ఆ పని ఇప్పుడైనా జరగాలి. అదే సమయంలో ఆ వంకన ప్రభుత్వాలు సహేతుక విమర్శ లకూ, అసమ్మతికీ పాతరేయకుండా చూడటం ప్రజాస్వామికవాదుల కర్తవ్యం.

# అది చిట్‌చాట్ కాదు.. 'చీట్'చాట్ : సీఎం రేవంత్‌పై హరీష్‌రావు ఫైర్



హైదరాబాద్: రేవంత్‌రెడ్డి చేసేది చిట్‌చాట్ కాదు.. చీట్‌చాట్ అంటూ మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. "ఢిల్లీలో చిట్ చాట్ చేస్తూ ఓల్డ్ సిటీ విద్యుత్ బకాయిలను ఆదానీకి అప్పగిస్తామని రేవంత్ అన్నారు. అసెంబ్లీలో మేము అడిగితే మేమెక్కడ అన్నామని అంటున్నారు. అబద్ధాలను, గోబెల్స్‌ను ప్రచారం చేస్తున్నారు" అంటూ హరీష్‌రావు మండిపడ్డారు. "రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. రుణమాఫీ విషయంలో ఆయన గజదొంగ. వంద శాతం రుణమాఫీ చేస్తామని మోసం చేశావు. మీ మంత్రులు, ఎమ్మెల్యేలే రుణమాఫీ జరగలేదని అంటున్నారు. రుణమాఫీ కాలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే అధికారులపై పేపర్లు విసిరేశారు. రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుందని. తుమ్మల చెప్పారు. ఆగస్టు 15లోగా ఎందుకు రుణమాఫీ చేయలేకపోయారు. నేను విసిరిన ఛాలెంజ్ అదే" అని హరీష్‌రావు అన్నారు. "రూ. 50 లక్షల రూపాయలు ఇస్తూ దొరికిన దొంగ రేవంత్ రెడ్డి. బీఆర్ఎస్ అంటేనే భారత రైతు సమితి. ఢిల్లీలో రాహుల్ గాంధీని రేవంత్ తప్పుదోవ పట్టిస్తున్నారు. రాహుల్ గాంధీ ఎప్పుడు హైదరాబాద్ వస్తారో చెప్పాలి. నేను ఎయిర్ పోర్టుకు వెళ్లి రాహుల్ గాంధీని రిసీవ్ చేసుకుని సీఎం స్వంత గ్రామానికి రుణమాఫీ అయిందో లేదో చెప్పడానికి తీసుకువెళ్తా. వ్యవసాయ శాఖ మంత్రి చెప్పినట్లు 20 లక్షల మందికి రుణమాఫీ కాలేదు" అని హరీష్‌రావు పేర్కొన్నారు.

# రిలయన్స్ ఏజీఎం సమావేశం: అంబానీ ప్రకటనలు




'రిలయన్స్ యాన్యువల్ జనరల్ మీటింగ్' ప్రారంభమైంది. ఇందులో ముకేశ్ అంబానీ మాట్లాడుతూ.. రిలయన్స్ ఇండస్ట్రీస్ తన ఈక్విటీ షేర్‌హోల్డర్‌కు 1:1 బోనస్ ఇష్యూను పరిశీలించడానికి 2024 సెప్టెంబర్ 5న తన డైరెక్టర్ల బోర్డుతో సమావేశం కానుందని వెల్లడించారు.

ఇందులో జియో ఏఐ క్లౌడ్ ఆఫర్ గురించి కూడా ప్రస్తావించారు.

100 జీబీ ఫ్రీ :-47వ వార్షిక సర్వసభ్య సమావేశంలో జియో ఏఐ క్లౌడ్ ఆఫర్ ప్రకటించారు. ఈ ఆఫర్ ప్రకటించినందుకు చాలా సంతోషంగా ఉందని షేర్‌హోల్డర్లను ఉద్దేశించి రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ అన్నారు. ఈ రోజు జియో వినియోగదారులు 100 జీబీ వరకు ఫ్రీ క్లౌడ్ స్టోరేజిని పొందుతారని ఆయన ప్రకటించారు. ఫోటోలు, వీడియోలు, డాక్యుమెంట్‌లు, అన్ని ఇతర డిజిటల్ కంటెంట్, డేటాను సురక్షితంగా నిల్వ చేయడానికి %ఒ% యాక్సెస్ చేయడానికి జియో ఏఐ క్లౌడ్ వెల్‌కమ్‌ని ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నాము. వచ్చే దీపావళి నుంచి ఇది అందుబాటులోకి రానున్నట్లు పేర్కొన్నారు.

1:1 బోనస్ ఇష్యూ:- సెప్టెంబర్ 5న జరగబోయే సమావేశంలో 1:1 బోనస్ ఇష్యూ ప్రతిపాదన ఆమోదించబడితే.. పెట్టుబడిదారుడు ప్రతి షేరుకు అదనపు వాటాను పొందే అవకాశం ఉంటుంది.డైరెక్టర్ల బోర్డు 1:1 బోనస్ ఇష్యూను ప్రతిపాదిస్తే.. కంపెనీ నిల్వలను క్యాపిటలైజ్ చేయడం ద్వారా నిధులు సమకూరుస్తాయి. 1:1 బోనస్ ఇష్యూ అనేది ఇప్పటికే ఉన్న షేర్‌హోల్డర్‌లు కలిగి ఉన్న షేర్‌ల సంఖ్యను పెంచడం ద్వారా రివార్డ్ చేయడానికి ఒక మార్గంగా పరిగణించబడుతుంది. ఇది ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా వారి షేర్‌లను సమర్థవంతంగా రెట్టింపు చేస్తుంది. బోనస్ ఇష్యూలు కంపెనీ తన భవిష్యత్తు అవకాశాలపై మరియు బలమైన ఆర్థిక స్థితిపై విశ్వాసాన్ని ప్రతిబింబిస్తాయి.

# త్వరలో రాహుల్ గాంధీ 'భారత్ డోజో యాత్ర'!



ఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరో యాత్రకు సిద్ధమయ్యారు. గతేడాది సార్వత్రిక ఎన్నికలకు ముందు భారత్ జోడో న్యాయ యాత్ర చేసిన రాహుల్..త్వరలో భారత్ డోజో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణనిచ్చే కేంద్రాలను డోజో అని పిలుస్తారు. ఈ సందర్భంగా..'గత ఏడాది భారత్ జోడో న్యాయ యాత్ర పేరిట వేల కిలోమీటర్లు ప్రయాణించా.ఆ యాత్రలో ఫిట్‌గా ఉండేందుకు ప్రతి రోజు సాయంత్రం మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకున్నారు. యాత్రలో భాగంగా నేను బస చేసే ప్రాంతంలో యువ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్ని కలిశాను' అని రాహుల్ గాంధీ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ మార్షల్ ఆర్ట్స్‌ని యువతకు పరిచయం చేయాలన్నదే మా లక్ష్యం. మార్షల్ ఆర్ట్స్ ద్వారా ఎలాంటి హింస లేకుండానే సెల్ఫ్ డిఫెన్స్ చేసుకోవచ్చు. సమాజంలో అందరూ సేఫ్‌గా ఉండాలంటే ఇలాంటి టెక్నిక్స్ కచ్చితంగా నేర్చుకోవాలి' అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

# వాళ్లనెప్పుడూ బెదిరించలేదు



కోల్‌కతా: తాను చేసిన వ్యాఖ్యలను కొన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సంస్థలు తప్పుగా వక్రీకరించాయని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మండిపడ్డారు.బుధవారం పార్టీ విద్యార్థి విభాగం కార్యక్రమంలో చేసిన ప్రసంగంపై కొన్ని మీడియా సంస్థలు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేశాయని 'ఎక్స్' వేదికగా వివరణ ఇచ్చారామె. తాను డాక్టర్లను బెందిరించలేదని బీజేపీ ఆరోపణలకు సీఎం మమత కౌంటర్ ఇచ్చారు.'నేను వైద్య విద్యార్థులు, ప్రజా సంఘాల ఉద్యమాలకు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఇదే విషయాన్ని నేను స్పష్టం చేస్తున్నా. వారి ఉద్యమానికి నేను సంపూర్ణ మద్దతు ఇస్తున్నా. నాపై ఆరోపణలు చేసినవారిని నేను ఎప్పుడూ బెదిరించలేదు. నేను బెదింరించినట్లు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అసత్యం. నేను బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడాను. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వ మద్దతుతో రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని బెదిరిస్తున్నారు.అరాచకం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు. అందుకే నేను బీజేపీ వాళ్లకు వ్యతిరేకంగా నా గళాన్ని వినిపించాను. నా ప్రసంగంలో ఉపయోగించిన పదాలు శ్రీ రామకృష్ణ పరమహంసకు సంబంధించినవి అని స్పష్టం చేశాను. సాధువు సైతం కొన్ని సమయాల్లో స్వరం పెంచాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. నేరాలు, నేరాలు జరిగినప్పుడు నిరసన గళం వినిపించాలని శ్రీరామకృష్ణ ప్రస్తావన తీసుకొని మాట్లాడాను' అని మమత స్పష్టం చేశారు.అయితే బుధవారం సీఎం మమత బెనర్జీ తన ప్రసంగం డాక్టర్లను బెదిస్తున్నట్లు ఉందని బీజేపీ నేత సువేందు అధికారి ఆరోపణలు చేశారు. రాబోయే రోజుల్లో టీఎంసీ విద్యార్థి విభాగంలోని విద్యార్థుల పని కుట్రదారుల ముసుగు విప్పడం, వారిని భయపెట్టడమని సీఎం మమత అన్నారని తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యతో ఆమె నిరసన తెలిపే డాక్టర్లను బెదిరిస్తున్నారని దుయ్యబట్టారు.

# తగ్గిన కాలుష్యం.. పెరిగిన ఆయుర్దాయం!

## భారత్‌లో కాస్తంత మెరుగైన వాయు నాణ్యత

## వెల్లడించిన షికాగో వర్సిటీ ఎయిర్‌క్వాలిటీ లైఫ్ ఇండెక్స్ నివేదిక



న్యూఢిల్లీ: భారత్‌లో 2022 ఏడాదిలో గాలిలో సూక్ష్మ ధూళికణాల గాఢత 19.3 శాతం తగ్గడంతో వాయునాణ్యత స్వల్పంగా మెరుగుపడిందని అమెరికాలోని షికాగో విశ్వవిద్యాలయంలోని ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ (ఈపీఐసీ) ప్రకటించింది.ఈ మేరకు రూపొందించిన 'వాయు నాణ్యతా జీవన సూచీ-2024'నివేదికను ఈపీఐసీ తాజాగా వెల్లడించింది. అయితే ఇప్పటికీ భారత్‌లో వాయుకాలుష్యం అధికంగా ఉందని, తగ్గించుకోకపోతే ప్రజల ఆయుర్దాయం తగ్గక తప్పదని హెచ్చరించింది. గాలిలో ఘనపు మీటర్‌కు 5 మైక్రోగ్రాముల మేరకే 2.5స్థాయి సూక్ష్మధూళి కణాలుండాలి. అంతకుమించి ఉండి, ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రమాణాలను అందుకోలేకపోతే భారత్‌లో ప్రజల ఆయుర్దాయం 3.6 ఏళ్లు తగ్గే ప్రమాదముందని నివేదిక హెచ్చరించింది.2022లో 2.5స్థాయి సూక్ష్మధూళి కణాలు తగ్గడానికి అక్కడి వాతావరణ పరిస్థితులు, ఉష్ణ పరిస్థితులు కారణమని నివేదిక విశ్లేషించింది. పశ్చిమబెంగాల్, జార?ండ్‌లలో ఈ వాయు కాలుష్య తగ్గుదల కనిపించింది. "భారత్ అంతటా వాయుకాలుష్యం తగ్గితే ఢిల్లీలో ప్రజల ఆయుర్దాయం 7.8 ఏళ్లు పెరగొచ్చు. డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలను అందుకోలేకపోతే మాత్రం ఢిల్లీ ప్రజల ఆయుర్దాయం 11.9 ఏళ్లు తగ్గవచ్చు.కాలుష్యం ఇలాగే కొనసాగినా, భారత్ నిర్దేశించుకున్న 2.5 స్థాయి వాయు నాణ్యతా ప్రమాణాలను అందుకోలేకపోయినా 8.5 ఏళ్లు క్షీణిస్తుంది" అని నివేదిక పేర్కొనడం విశేషం. పశ్చిమబెంగాల్‌లోని 24 పరగణాల జిల్లాలో వాయునాణ్యత పెరిగితే అక్కడి వారి ఆయుర్దాయం 3.6 ఏళ్లు ఎక్కువ అవుతుందని నివేదిక పేర్కొంది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్తాన్‌ల్లో వాయకాలుష్యం అధికంగా ఉంటే 2.9 ఏళ్ల ఆయుర్దాయం తగ్గనుంది. నగరాల సమీప జిల్లాలతో పోలిస్తే దూరంగా ఉన్న జిల్లాల్లో 2017తో పోలిస్తే 2022లో కాలుష్యం 18.8 శాతం తగ్గింది. దీంతో 44.67 కోట్ల మంది ఆయుర్దాయం 10.8 నెలలు పెరిగింది. కాలుష్యాన్ని తగ్గించేందుకు భారత్ వినూత్న విధానాలను అవలంబిస్తోందని నివేదిక పేర్కొంది. 2019లో గుజరాత్ తొలిసారిగా వీటిని అమల్లోకి తెచ్చింది. అప్పటి నుంచి ఇప్పటిదాకా సూరత్‌లో కాలుష్యం 20-30 శాతం తగ్గింది. నివాసప్రాంతాల్లో కాలుష్య ఉద్గారాలను తగ్గించేందుకు, వంటచెరకు వాడకం తగ్గించడానికి కేంద్రం ప్రధాన్‌మంత్రి ఉజ్వల యోజన పథకాన్ని అమలుచేస్తుండటాన్ని నివేదిక ప్రస్తావించింది.

# బెంగాల్ బంద్ హింసాత్మకం

## పోలీసులతో బీజేపీ కార్యకర్తల ఘర్షణ

## బంద్‌కు మిశ్రమ స్పందన



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటనతోపాటు మంగళవారం జరిగిన 'నబన్నా అభియాన్'పై పోలీసుల దాడికి నిరసనగా ప్రతిపక్ష బీజేపీ తలపెట్టిన 12 గంటల రాష్ట్ర బంద్ హింసాత్మకంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల పోలీసులతో బీజేపీ నేతలు, కార్యకర్తలు ఘర్షణకు దిగారు. పోలీసులపై రాళ్లు రువ్వడంతో జనాన్ని చెదరగొట్టడానికి లాఠీచార్జి చేయాల్సి వచ్చింది. బీజేపీ కార్యకర్తలు రైలు పట్టాలపై నిరసన ప్రదర్శనలు చేపట్టారు. రాష్ట్రమంతటా ర్యాలీలు నిర్వహించారు. ఉదయం రోడ్లపై బైఠాయించిన బీజేపీ మాజీ ఎంపీలు రూపా గంగూలీ, లాకెట్ చటర్జీ, రాజ్యసభ సభ్యుడు సమిక్ భట్టాచార్య, ఎమ్మెల్యేల అగ్నిమిత్ర పాల్‌తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలో బీజేపీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. 'బంగ్లా బంద్'కు మిశ్రమ స్పందన లభించింది. వ్యాపార, విద్యా సంస్థలు, కార్యాలయాలు పాక్షికంగా మూతపడ్డాయి. రోడ్లపై ఘర్షణలు జరుగుతాయన్న అనుమానంతో ప్రజలు చాలావరకు ఇళ్లకే పరిమితమయ్యారు. రాజధాని కోల్‌కతాలో ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించింది. బలవంతంగా దుకాణాలు మూసివేయిస్తున్న బీజేపీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

ఇద్దరు బీజేపీ కార్యకర్తలపై కాల్పులు!

ఉత్తర 24 పరగణాల జిల్లాలోని భాత్‌పారాలో ఇద్దరు బీజేపీ కార్యకర్తలపై కాల్పులు జరిగాయని ఆ పార్టీ నేతలు ఆరోపించారు. అయితే, ఇందులో నిజం లేదని, ఆ ఇద్దరు కార్యకర్తలపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని పోలీసులు చెప్పారు. ఈ దాడిలో గాయపడిన బాధితులను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించామని తెలిపారు. తమ కార్యకర్తలపై తృణమూల్ కాంగ్రెస్ నాయకులు తుపాకీతో కాల్పులు జరిపారని బీజేపీ మాజీ ఎంపీ అర్జున్ సింగ్ పేర్కొన్నారు.

బంద్‌పై పిటిషన్ కొట్టివేత

బీజేపీ తలపెట్టిన 12 గంటల బంగ్లా బంద్ చట్టవిరుద్ధమని ప్రకటించాలని కోరుతూ సంజయ్ దాస్ అనే లాయర్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని కలకత్తా హైకోర్టు బుధవారం కొట్టివేసింది. ఇదే కోర్టులో ఇష్టారాజ్యంగా ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేయకుండా గతంలోనే ఆయనపై నిషేధం విధించామని న్యాయస్థానం తేల్చిచెప్పింది. నిషేధం అమల్లో ఉండగా దాఖలు చేసిన వ్యాజ్యాన్ని విచారించలేమని స్పష్టం చేసింది. పిటిషనర్ సంజయ్ దాస్‌కు రూ.50 వేల జరిమానా విధించింది. ఈ సొమ్మును 10 రోజుల్లోగా పశ్చిమ బెంగాల్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీకి చెల్లించాలని ఆదేశించింది.

డిమాండ్లు నెరవేర్చేదాకా ఉద్యమిస్తాం

పశ్చిమ బెంగాల్‌లో గత 20 రోజులుగా ఆందోళనలు, నిరసనలు కొనసాగుతున్నాయి. జూనియర్ డాక్టర్ హత్యకు ఖండిస్తూ వైద్యులు, వైద్య సిబ్బంది ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. తమకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. వెంటనే ఆందోళనలు విరమించి, విధుల్లో చేరాలని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోరగా జూనియర్ డాక్టర్ల ఫోరమ్ అందుకు నిరాకరించింది.

నిందితుడితో సంబంధం ఉన్న ఏఎస్ఐకి పాలిగ్రాఫ్ టెస్టు

జూనియర్ డాక్టర్‌పై అత్యాచారానికి పాల్పడి, హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సంజయ్ రాయ్‌తో సంబంధాలున్న ఏఎస్ఐ అదత్తాకునూప్ సీబీఐ అధికారులు బుధవారం పాలిగ్రాఫ్ టెస్టు నిర్వహించారు. ఈ కేసులో అనూప్ దత్తాను పోలీసులు ఇప్పటికే ప్రశ్నించారు. ఇప్పటిదాకా ఎనిమిది మందికి పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహించారు. అనూప్ దత్తా కోల్‌కతా పోలీసు వెల్ఫేర్ కమిటీలో పనిచేస్తున్నాడు. వైద్యురాలిపై అఘాయిత్యం జరిగాక నిందితుడు సంజయ్ రాయ్ ఈ విషయాన్ని అనూప్ దత్తాకు తెలియజేసినట్లు సీబీఐ అధికారులు భావిస్తున్నారు.

# ముఖేష్ అంబానీని బీట్ చేసిన గౌతమ్ అదానీ.. మన దేశ నయా కుబేరుడు.. సంపన్నుల పూర్తి లిస్టు ఇదే..



భారతీయ కలియుగ కుబేరుడు ఎవరంటే వెంటనే ముఖేష్ అంబానీ అని చెప్పేవారు.. అయితే ఇప్పుడు ముఖేష్ అంబానీని బీట్ చేసి నయా అభినవ కుబేరుడుగా అవతరించాడు ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ.పోర్టులు, విమానాశ్రయాలు, సిమెంట్, గ్రీన్ ఎనర్జీ వంటి భిన్న రంగాలలో పనిచేస్తున్న బిలియనీర్ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ ఇప్పుడు మన దేశంలోనే కాదు ఆసియాలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా మారారు. చాలా కాలంగా నంబర్-1 స్థానంలో ఉన్న ముఖేష్ అంబానీని వెనక్కి నెట్టాడు. గౌతమ్ అదానీ 2023 ప్రారంభంలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికను ఎదుర్కోవలసివచ్చింది. దాదాపు ఏడాది తర్వాత ఈ అద్భుతం జరిగింది. అదానీ వ్యాపారంలో ఎదురైన ఒడిదుడుకుల నుండి కోలుకోవడానికి ఒక సంవత్సరం కంటే ఎక్కువ సమయం పట్టింది. 31 జూలై 2024 వరకు డేటా ను ప్రకటించిన హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2024 ప్రకారం గౌతమ్ అదానీ దేశంలోనే అత్యంత ధనవంతుడు. ఆయన సంపద రూ.11.6 లక్షల కోట్లు దాటింది.

**ప్రతి 5 రోజులకు ఒకరు బిలియనీర్**

హురున్ ఇండియా జాబితా ప్రకారం ఈ సంవత్సరం జూలై 31, 2024 వరకు భారతదేశం ప్రతి 5 రోజులకు ఒక బిలియనీర్‌ను సృష్టించింది. ఆసియాలో సంపద సృష్టిలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుండగా.. అదే సమయంలో చైనాలో సంపద క్షీణిస్తోంది. 2024 నాటికి భారతదేశంలో సంపద సృష్టిలో 29 శాతం పెరుగుదల నమోదైంది. దేశంలో బిలియనీర్ల సంఖ్య 334 కి చేరుకుంది.

జాబితాలో చేర్చబడిన వ్యక్తులు ఎవరంటే

హురున్ ఇండియా రిచ్ ప్రకటించిన ఈ జాబితాలో అదానీ మొదటి ప్లేస్ లో ఉండగా ముఖేష్ అంబానీ రెండో స్థానానికి చేరుకున్నారు. ముఖేష్ అంబానీ సంపద రూ.10.14 లక్షల కోట్లకు చేరింది. 3.14 లక్షల కోట్ల సంపదతో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు శివ్ నాడార్.. కుటుంబం ఈ జాబితాలో మూడవ స్థానంలో ఉన్నారు. ఎస్. వ్యాక్సిన్ తయారీ కంపెనీ సీరమ్ ఇన్‌స్టిట్యూట్ యజమాని పూనావాలా మన దేశంలోనే సంపన్నుల లిస్టు లో నాలుగో స్థానంలో ఉన్నారు. సన్ ఫార్మాస్యూటికల్స్‌కు చెందిన దిలీప్ శాంఘ్వీ ఐదో స్థానంలో ఉన్నారు. గత 5 సంవత్సరాలలో భారతదేశంలోని టాప్-10 బిలియనీర్లలో నిరంతరంగా చేరిన వ్యక్తులు 6 మంది ఉన్నారు. ఈ జాబితాలో కుమార్ మంగళం బిర్లా కుటుంబం ఆరో స్థానంలో, గోపీచంద్ హిందూజా ఏడో స్థానంలో, రాధాకృష్ణ దమానీ ఎనిమిదో స్థానంలో, అజీమ్ ప్రేమ్‌జీ తొమ్మిదో స్థానంలో, నీరజ్ బజాజ్ కుటుంబం పదో స్థానంలో నిలిచారు.

తొలిసారిగా సంపన్నుల లిస్టు లో అడుగు పెట్టిన షారుఖ్ ఖాన్

అయితే ఈ సంపన్నుల లిస్టు లో తొలిసారిగా బాలీవుడ్ బాద్షా షారుఖ్సంపదతో హురూన్ సంపన్నుల జాబితాలో అడుగుపెషారుఖ్ సం ఖాన్ అడుగు పెట్టినట్లు తెలుస్తోంది. స్టార్ హీరో షారూఖ్ ఖాన్ రూ. 7,300ట్టాడు. కోట్ల పద వ్యాపార భాగస్వామి జూహీ చావ్లా కంటే చాలా ఎక్కువ. రూ. 4,600 కోట్ల నెట్‌వర్త్ ఎంటర్‌టైనర్‌లలో జూహీ చావ్లా రెండవ స్థానంలో నిలిచింది. షారుఖ్ సంపద పెరుగుదలకు కారణం కోల్ కతా నైట్ రైడర్స్ లో వాటా, రెడ్ చిల్లీస్ ఎంటర్ టైన్మెంట్ అని తెలుస్తోంది. ఇక సిని ప్రముఖులు సంపన్నుల జాబితాలో హృతిక్ రోషన్, అమితాబ్ బచ్చన్, కరణ్ జోహార్ లు వరసగా మొదటి ఐదు స్థానాల్లో ఉన్నారు.